RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 322, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 25 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-

చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం?

## కిమ్ కుటుంబంలో కీలక పరిణామాలు




ఉత్తర కొరియాలో కిమ్ సోదరికి కీలక పదోన్నతి

అధికారంపై పట్టు బిగిస్తున్న కిమ్ కుటుంబం

కేరళ ఇకపై 'కేరళం'.. పేరు మార్పు

## ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం




కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం

కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

.."నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో

## తెలీదు.." ట్రంప్ భావోద్వేగం




మార్-ఎ-లాగో ఘటనపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు

తనపై చాలామంది కన్నేశారంటూ నిర్వేదం



గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని

## నేనెప్పుడూ చెప్పలేదు

- కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్
- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ మిగతా..2లో

# ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు..?

రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్

గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ

ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం

రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ

పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం

సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత




హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మిగతా..2లో

## ఆపరేషన్ ఆక్టోపస్...

డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్




- 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్
- 16 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు.. 104 మంది అరెస్ట్
- నిందితులకు సహకరించిన బంధన్ బ్యాంక్ అధికారి కూడా అరెస్ట్
- దేశవ్యాప్తంగా 1,055 కేసుల్లో 127 కోట్ల మోసాలు చేసినట్లు గుర్తింపు

# రూ.234 కోట్లతో 59 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా జరిగింది

## గత ఐదేళ్లలో 2032 ఆలయాలపై దాడులు జరిగాయి

- ఆ రోజు ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే నేను కల్తీ నెయ్యిపై మాట్లాడాను
- కల్తీ అని తేలిన నివేదికను నాటి ఛైర్మన్ తొక్కిపెట్టారని సీఎం వెల్లడి
- నాటి టీటీడీ ఛైర్మన్ పీఏ రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారని ఆరోపణ




అమరావతి: తాను ఎన్డీయే సమావేశంలో టీటీడీ కల్తీ నెయ్యి గురించి మాట్లాడింది జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) ఇచ్చిన నివేదిక ఆధారంగానేనని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలో 'కల్తీ నెయ్యి' వ్యవహారంపై జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ) జరిగిన అక్రమాలను, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన తీరును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సభ్యులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మిగతా..2లో

## శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీ మన్నె సుధాకర్ గారు

RTO Office (AO), Khammam

మరణం: 11-02-2026

మా ఉనికి, ఊపిరి, ఉత్సాహం అన్నీ "మీరే".. అహర్నిశలు మా కోసం శ్రమించింది "మీరే"..
మా అందరి హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకొన్న మీరు ఆకస్మికంగా
మా నుండి దూరమైననూ మీ మధురస్మృతులు మా మదిలో పదిలం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

భార్య: మన్నె కృష్ణకుమారి కుమారుడు: మన్నె అభినవ్

తల్లిదండ్రులు

మన్నె శాయిబాబు (లేటు) - అరుణకుమారి

పెద్దకర్మ: ది. 25-02-2026 బుధవారం మా స్వగృహము శ్రీనగర్‌కాలనీ, రోడ్ నెం-12, ఖమ్మం నందు జరుపబడును. సెల్: 9866996327

నోట్: ఈ ప్రకటననే కార్డుగా భావించి రాగలరని ప్రార్థన.

## జడ్పీటీసీ, ఎంపీటీసీ

# ఎన్నికలకు బ్రేక్

- తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా
- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నిర్ణయం కోసం ఎదురుచూపు
- కేంద్రం తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నందున, దానిపై స్పష్టత వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం మిగతా..2లో



## 'మేం తట్టి లేపితేనే రివ్యూలా?'..

రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు

- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది. ఈరోజు వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. ' మిగతా..2లో

## ఆరోగ్య ఉపకేంద్రం వద్ద నీటి కొరతను తగ్గించేందుకు బోరు బావి తవ్వకం




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం(నేటిశుభోదయ)ఫిబ్రవరి 24. : సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామంలో గల ఆరోగ్య ఉపకేంద్రం వద్ద ఎలాంటి నీటి ఎద్దడి కొరత ఉండకుండ వచ్చే వేసవికాలన్ని అనుసరించి గ్రామ ప్రజలు ఇబ్బంది పడకుండ బోరు బావి తవ్వకం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్ర లతశంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు, వార్డ్ సభ్యులు పాప గంగారెడ్డి, తలారి హేమంత్, కొమ్మటి గంగాధర్, ఒడ్డెం మౌనిక, అరిగెల సావిత్రి, గుద్దేటి లక్ష్మి, గంభీరావుపేట్ అఖిల్, బుక్య గంగాధర్, మేకల సంధ్య, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నరు.

## నాయకుల ఐక్యతతోనే గ్రామాల ప్రగతి సాధ్యం



కేశంపేట, నేటి శుభోదయ: స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముచింతల్ లో నిర్వహించిన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ సర్పంచ్‌లు హాజరై గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించారు. చింతకుంటపల్లి సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ మాట్లాడుతూ .. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు నిధులు కేటాయించాలని కోరారు. గ్రామంలోని నాయకులు అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఎమ్మెల్యే శంకరయ్య స్పందిస్తూ రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని, గ్రామాభివృద్ధి విషయంలో ఏ పార్టీకి చెందిన సర్పంచ్ అయినా తన సహకారం ఉంటుందని తెలిపారు. గ్రామంలో అభివృద్ధిని ఎవరైనా అడ్డుకుంటే వారితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. నాయకుల ఐక్యత, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## నర్రపల్లి గ్రామంలో సెల్ ఫోన్ సిగ్నల్ సమస్య తీరినట్లే

### నర్రపల్లి గ్రామ సర్పంచ్ ఓర్సు హేమలత శ్రీహరి,
### ఉప సర్పంచ్ వేగల వేణుగోపాల్ రెడ్డి.
### నెట్వర్క్ సంస్థ బిఎస్ఎన్ఎల్ కోసం స్థలం సేకరణ.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 24: సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామానికి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కోసం సర్పంచ్ హేమలత శ్రీహరి పిలుపు మేరకు ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీధర్ అలాగే డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ అలాగే జితేందర్ సింగ్ గ్రామానికి విచ్చేసి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ విస్తరించడానికి స్థలాన్ని చూడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఓర్సు హేమలత శ్రీహరి అలాగే ఉప సర్పంచ్ వెలగ వేణుగోపాల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.




## పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

### భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్యను ఖండించిన ఎంపీ రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ నేతలు పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

## కొమిరిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళకు ఘన సన్మానం



వైరా, నేటి శుభోదయ ::: వైరాలో కొమిరిశెట్టి శ్రీధర్ చిట్ ఫండ్ కంపెనీ నందు నూతనంగా మొట్టమొదటిసారిగా మహిళా మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాపా చంద్రకళను, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను, 2 వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి,12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, 13 వ వార్డు కౌన్సిలర్ ముల్లపాటి విజయలక్ష్మిని వారి ఇంటి వద్ద అత్యంత ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ ఆరో వార్డు ప్రజలు నన్ను గెలిపించి నందు కు ముందు గా కృతజ్ఞతలు తెలియాచేశారు. వైరా మున్సిపాలిటీ అందరి కౌన్సిలర్ల సహకారంతో నెంబర్ వన్ గా ఉంచుతానని పారదర్శకతతో పనిచేస్తామని అవినీతి రహిత పాలన అందించటమే నా ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు. వార్డులలో ముఖ్యమైన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్ మెంబర్లు ఆరుగురు మహిళలు కౌన్సిలర్ గా ఎన్నిక కావడం సంతోషమని, జిల్లాలోని లయన్ మెంబర్లు నలుగురు మున్సిపల్ చైర్పర్సన్లుగా ఎన్నికయ్యారని ఈ సందర్భంగా తెలిపారు. సేవే మార్గంగా పనిచేస్తూ సమాజంలో ఉన్న ప్రజలకు సేవలందించడం ద్వారానే ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడ్డారని ఆయన అన్నారు. వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ముళ్ల పాటి సీతా రాములు మాట్లాడుతూ మున్సిపాలిటీని జిల్లాలోని మోడల్ మున్సిపాలిటీగా మునిసిపల్ చైర్మన్ చంద్రకళ సహకారంతో ముందు ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, లగడపాటి ప్రభాకర్ రావు, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, చింతోజు నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్ రావ్, గద్దె నీరజ, చెరుకూరి శ్రీనివాసరావు, నంబూరి రామారావు, నంబూరి శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, సుగ్గల మాధవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# మేలో ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహా సభలు

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య





ఏలూరు, నేటి శుభోదయ ::: మే నెలలో ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య చెప్పారు. ఏలూరులోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి మూడేళ్లకు ఒకసారి నిర్వహించే రైతు సంఘం రాష్ట్ర మహాసభలు




రాష్ట్రంలోని రైతాంగాన్ని మరింత ఐక్యం చేసే విధంగా ఈసారి ఏలూరులో నిర్వహించేందుకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించిందని ప్రకటించారు. ఈ మహాసభల నిర్వహణకు అందరూ సహకరించాలని కోరారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం వలన మన వ్యవసాయం రంగం మరింత సంక్షోభంలో కూరుకు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా నుండి 13 రకాల పంటలు ఎటువంటి సుంకాలు లేకుండా దిగుమతి అయితే ఆయా పంటల ధరలు పడిపోతాయని చెప్పారు. వ్యవసాయ నష్టాలతో ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా పది రకాల చట్టాలు తీసుకువచ్చిందని చెప్పారు. విత్తన చట్టం, విద్యుత్ చట్టం, డిజిటల్ అగ్రి మిషన్, వ్యవసాయం మార్కెట్ చట్టాలు వంటివి అన్నీ కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలేనని విమర్శించారు. రైతులు కోరుతున్న మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావడం లేదన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటం తప్ప మరో మార్గం లేదని అందుకు రైతాంగం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతాంగానికి ప్రైవేట్ మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం రవాణా కిరాయిలు, హమాలీ చార్జీలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఘంటా అప్పారావు, సున్నా వెంకట్రావు, లావేటి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరమైన చర్యలకు మాకేం సంబంధం

### మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే వత్తాసు పలకాలా..?
### తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లుతారా..?
### బాధిత ఉద్యోగిని ఫిర్యాదు చేస్తే, కాంగ్రెస్ పై నిందలా..?
### ప్రత్యక్ష వీడియోలు ఉన్నా సీపీఐ నేతలకు కనిపించట్లేదా?
### చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐ కే చెల్లింది
### మీడియా సమావేశంలో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు



ఏదులాపురం, నేటి శుభోదయ ::: అవుట్ సోర్సింగ్ హౌసింగ్ ఉద్యోగినిపై అమర్యాదగా, అనుచితంగా వ్యవహరిస్తూ, దుర్భాషలాడిన ఏదులాపురం మాజీ సర్పంచ్, సీపీఐ ఖమ్మం రూరల్ మండల నాయకులు చెరుకుపల్లి భాస్కర్ పై చట్టపరమైన చర్యలకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లటం ఆ పార్టీ నాయకులకే చెల్లిందన్నారు. వరంగల్ క్రాస్ రోడ్డులోని 29వ వార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. గృహ నిర్మాణ శాఖ ఉద్యోగ విధుల్లో భాగంగా సిబ్బందితోపాటు కలిసి వచ్చిన మహిళా ఉద్యోగినిని వందలాదిమంది చూస్తుండగా చెరుకుపల్లి భాస్కర్ దుర్భాషలాడారని, ఇదే విషయమై ఆమె ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలతో సహా సోషల్ మీడియాలో తిరుగుతున్నా, స్థానిక సీపీఐ నాయకులు 'మసిపూసి మారేడు కాయ చేయాలని' చూస్తుండటాన్ని తప్పుబట్టారు. జరిగిన ఘటనకు చింతించకుండా అధికార పార్టీ స్థానిక నాయకులపై అవాకులు చెవాకులు పేలుతుండటాన్ని ఖండించారు. మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే వత్తాసు పలకాలనే రీతిలో సీపీఐ నాయకులు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐ ఏదులాపురం నాయకుల కే చెల్లిందన్నారు. సీపీఐపై రాజకీయ కక్షలు పెట్టుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. జరిగిన ఘటనను వక్రీకరించే రీతిలో ఆ పార్టీ నాయకుల వ్యవహార శైలి ఉంది తప్ప సోషల్ మీడియాలో వచ్చిన ఆ ఘటన వీడియోలు జనం చూశారు. దానిని సరిదిద్దు కోవాలనే ఇంగితం లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఏదులాపురం సీపీఐ నాయకులు గుడ్డ కాల్చి మీదేసే ధోరణి మానుకొని, వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ మీద ఆరోపణలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, 29వ వార్డ్ కౌన్సెలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి,వెంపటి సురేష్, ప్రద్యుమ్న చారి, నూకల రామ్మోహన్ రెడ్డి, కె. శిరిషా రంజిత్ రెడ్డి, కళ్ళెం శేషిరెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి, రామిశెట్టి రమేష్, అశోక్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజాస్వామ్యమా?

### లేక పోలీస్ రాజ్యమా?
### ఖమ్మం గుమ్మంలో పేదల ఇళ్ల కూల్చివేతలపై హరీశ్ రావు





హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం వెలుగుమట్ల వినోబా నగర్ కూల్చివేతలను మాజీ మంత్రి హరీశ్ రావు ఖండించారు. అప్పులు చేసి పేదలు నిర్మించుకున్న ఇళ్లను వేల మంది పోలీసుల పహారాలో కూల్చివేయడం అత్యంత హేయమైన చర్య అని ఈ రాక్షస కాండను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఈ మేరకు ఇవాళ ఓ ప్రకటన విడుదల చేసిన హరీశ్ రావు ఇది ప్రజాస్వామ్యమా? లేక పోలీస్ రాజ్యమా? అని ప్రశ్నించారు. నాలుగు జిల్లాల నుండి వేల మంది పోలీసులను మోహరించి, ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించి ఇళ్లను కూల్చాల్సిన అవసరం ఏమొచ్చింది, పేద ప్రజలు మీకేమైనా తీవ్రవాదుల్లా కనిపిస్తున్నారా అని నిలదీశారు.

#### ఈ ప్రభుత్వాన్ని దహించి వేయడం ఖాయం

పోలీసులను అడ్డం పెట్టుకుని మీడియాను రాకుండా అడ్డుకుంటున్నారంటేనే మీరు చేస్తున్న అరాచకం లోకానికి తెలియకూడదనే మీ భయం అర్థమవుతోందని చీకటి పనులు చేసేవారే మీడియాను చూసి భయపడతారన్నారు. మేము అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం అని నమ్మబలికిన రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నేడు ఉన్న ఇళ్లను కూలగొట్టి పేదలను నడిరోడ్డుపై నిలబెడుతున్నారని ధ్వజమెత్తారు. ఓటు వేసినందుకు మాకు తగిన శాస్తి జరిగింది అని బాధితులు రోదిస్తుంటే గుండె తరుక్కు పోతున్నదన్నారు. ఎంతో కష్టపడి, రూపాయి రూపాయి పోగేసి కట్టుకున్న ఇళ్లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రత్యామ్నాయం చూపకుండా కూల్చడం అమానుషం అన్నారు. బాధితుల ఆవేదన రేపు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దహించి వేయడం ఖాయం అన్నారు.

#### ఇంచు భూమి కూడా కదిలించడానికి వీల్లేదు

వెంటనే ఈ అక్రమ కూల్చివేతలను ఆపి పోలీసులు వెనక్కి వెళ్లాలన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పేదలపై కర్రలు ఎత్తడం మానేసి, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని, పేదల గూడు చెదిరితే.. మీ అధికారం గద్దెలు అంతే వేగంగా కూలుతాయని హెచ్చరించారు. వెంటనే కూల్చివేతలు ఆపి బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇంచు భూమి కూడా కదిలించడానికి వీల్లేదని పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలబడు తుందన్నారు. ఖమ్మం బిడ్డల కన్నీళ్లకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

## సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం కృషి చేయాలి

### - కొల్లు వెంకటేశ్వర రావు



కోదాడ, నేటి శుభోదయ ::: కోదాడ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి పురపాలక సంఘ నూతన పాలకవర్గం తక్షణమే కృషి చేయాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. పట్టణంలోని పలు వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు స్తంభాలు, స్ట్రీట్ లైట్లు, పారిశుధ్యం, త్రాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పనకు త్వరితగతిన కృషి చేయాలని చెప్పారు. వార్డులలో వారానికి కేవలం రెండు రోజులు మాత్రమే ఇండ్ల వెంట చెత్త సేకరిస్తున్నారని, అలా కాకుండా కనీసం రోజు విడిచి రోజైనా చెత్తను సేకరించాలని కోరారు. పట్టణంలోని ప్రధాన రహదారుల మీద పశువుల సంచారాన్ని, మాంసం విక్రయాలను, ఫ్లెక్సీలు కట్టడాన్ని, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని కఠినంగా నిరోధించాలని డిమాండ్ చేసారు. పెద్ద చెరువు కట్ట మీద ఆకతాయిలు మద్యం తాగి, ఖాళీ సీసాలను పగులకొట్టి నడిచే దారి మీదే వేస్తున్న గాజు ముక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, కరెంటు స్తంభాలకు కాలిపోయిన బల్బుల స్థానంలో కొత్త బల్బులను ఏర్పాటు చేసి మార్నింగ్ వాకర్స్ కు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సంక్షేమ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని గెలిపించాయి




నేటి, శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డ్ (పల్లిపాడు గ్రామం) లో నిన్న రాత్రి అక్కడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం మేరకు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఉపాధ్యక్షులు బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. కార్యకర్తలు పూలుచల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో బొర్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం పేదప్రజానీకానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చురుగొన్నారని అందుకే పంచాయతీ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాలుగో వార్డు కౌన్సిలర్ బొర్రా ఉమాదేవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓర్సు రాధాకృష్ణ, బత్తుల శేషగిరి, ఓర్సు పరుశరాం, షేక్ సమీర్, ఓర్సు శివ, దేవళ్ల లక్ష్మణుడు, మాచర్ల నాగరాజు, బత్తుల శ్రీను, బత్తుల భాస్కర్, ఓర్సు బాలరాజు, డాక్టర్ నాగేశ్వర్ రావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, రాయల రామ లక్ష్మణుడు, ఓర్సు పెద్ద వెంకన్న, ఈడ సత్యం, రాయల వెంకటేశ్వర్లు, షేక్ ఇమావుద్దీన్, రాయల రామకృష్ణ, షేక్ చిన్న సైదులు, మాచర్ల సత్యం, షేక్ కాశీం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం భూదాన్ భూముల్లో గుడిసెల తొలగింపు నిరంకుశ చర్య




**పోలీస్ బలగాలతో పేదలపై ప్రతాపం**
**భూదాన్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి**
**ముస్లిం లీగ్ పార్టీ ( ఐయుఎంఎల్ ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత పై ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్ ) పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా తీవ్రంగా ఖండించారు. భూదాన్ భూముల్లో పేదలు గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని దాదాపుగా 650 కుటుంబాలకు పైగా ఇక్కడ నివాసం ఉంటున్నారని, భారీ పోలీసు బలగాలతో ఎటువంటి సమాచారం లేకుండా, జెసిబి లతో కూల్చివేయడం అమానుషమని, ఆయన అన్నారు. భయాందోళన వాతావరణంలో తెల్లవారుజామున 3 గంటల నుండే జెసిబిల సహాయంతో కూల్చివేతలకు శ్రీకారం చుట్టారని, ఇది అన్యాయమైన చర్య, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. పేదల పక్షాన న్యాయపరమైన పోరాటాలకు సిద్ధంగా ఉంటాం అని చెప్పారు.

# ఇండ్ల కూల్చివేతను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసిన సిపిఎం నాయకుల అరెస్ట్

**టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధం**
**అర్హులైన బాధితులకు స్థలాలు కేటాయించాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేతను వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగిన సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్ రావు ఖండించారు. పదేళ్లుగా అక్కడే నివసిస్తూ జీవనం సాగిస్తున్న వందలాది పేద కుటుంబాలను ఒక్కసారిగా భారీ పోలీస్ బలగాలతో ఖాళీ



చేయించడం సరైంది కాదన్నారు. పేదల నివాస హక్కును రక్షించాల్సిన ప్రభుత్వం, వారి ఇళ్లను కూల్చివేసి రోడ్డున పడేయడం అన్యాయమని విమర్శించారు. ఇండ్ల కూల్చివేతను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన శాంతియుత నిరసనలో పాల్గొన్న సీపీఐ(ఎం) నాయకులను అరెస్ట్ చేసి నిర్బంధించడం సరైన కాదన్నారు. ఇదే సమయంలో కొంతమంది అరాచక శక్తులు ఈ ఇళ్ల సమస్యను ఆసరాగా చేసుకుని పేదల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తూ తప్పుడు హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన పేద కుటుంబాలందరికీ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు తాత్కాలిక నివాసం, ఆహారం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, భూక్యా శ్రీనివాస్ రావు, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు కూచిపూడి నరేష్, వడ్లముడి నాగేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి, కొండం కరుణాకర్, పి సుభాష్, నల్లమల్ల సత్యనారాయణ, జట్ల ఆనందరావు పోటు హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కు అభినందనలు

**వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్**



నేటి, శుభోదయ ::: హైదరాబాద్ లో సీఎం, డిప్యూటీ సీఎం నివాసాలలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మర్యాపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి వైరా నియోజకవర్గ సమస్యలను వారికి వివరించి నియోజకవర్గ అభివృద్ధి నిదు లు మంజూరు చేయాలని కోరడం జరిగింది. వెంటనే వారు స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు రూపొందించుకోండి త్వరితగతన నిధులు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వారు స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి సానుకూలంగా ప్రత్యేకమైన దృష్టి పెట్టినందుకు సీఎం కు డిప్యూటీ సీఎం కు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# వృద్ధులను ఆదుకుందాం - డాక్టర్ కాపా మురళీకృష్ణ



నేటి, శుభోదయ ::: వయసు పైబడిన నిరుపేద వృద్ధులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని వృద్ధాప్యంలో వారికి చేయూతనందించాలని ఫాస్ట్ జిల్లాగవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. వైరాలోని గొల్లపూడి లో ఉన్న విశ్వాస వృద్ధుల వసతి గృహం నందు లయన్ ఉంద్రు శ్యాంబాబు తండ్రి అయిన ఉంద్రు ఆనందరావు రెండవ వర్ధంతి సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆనందరావు జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన వృద్ధుల ను అత్యంత శ్రద్ధగా వారి ఆరోగ్య బాగోగులను ఆశ్రమ నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ద్వారా ప్రతి ఒక్కరు వృద్ధులకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి, జిల్లా విజన్ ఐ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్, గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాలా మహాలక్ష్మి, గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి, కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అగ్రకుల అహంకారులను కఠినంగా శిక్షించాలి



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 24.: నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మరణించడం అమానుషమని నిజామాబాద్ రూరల్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారి నరేష్ అన్నారు. జాతరకు వెళ్లిన రజక దంపతులైన గణేష్, మౌనికల రెండు నెలల పసిబిడ్డ తల్లి చెల్లిపై దాడి చేయగా ఈ దాడిలో పాప ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమైనది. అలాగే ఈ ఘటనపై మనం బీసీలమందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఈ యొక్క దారుణనికి పాల్పడిన వారు ఎంతటి వారైన సరే ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మునుముందు బీసీలకు అండగా ప్రభుత్వం నిలవాలని ఈ సందర్భంగా బండారి నరేష్ డిమాండ్ చేశారు. జై బీసీ జై జై బీసీ అని నినాదలు వినిపించారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరపాలి

**జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.**
**పరీక్ష రాసే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి.**
**విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన సంబంధిత అధికారులదే బాధ్యత.**
**ఇంటర్మీడియట్ పరీక్షల సమయం కనుక కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఫిబ్రవరి 24: ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తవ్వివకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత ఆర్డీఓలు, ఎంపిడిఓలు, ఆర్.సి.లు, పోలీస్ శాఖ అధికారులు, విద్యుత్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి మార్చ్ 18వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు, జిల్లాలో మొత్తం 1,54,472 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు,ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవ్వరూ కూడా మొబైల్ ఫోన్స్ తీసుకెళ్లకూడదని,విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికాలు, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి, అనంత్ రెడ్డి, సరిత, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాచారం పట్టణ కేంద్రంలో నంది వనపర్తి రోడ్డును బాగు చేయండి

**సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి తెలకమళ్ల యాదగిరి.**
**బిఆర్ఎస్ పార్టీ వార్డు నెంబర్ ఎండి జానీ.**
**స్థానిక వ్యాపారవేత్తలు అందరూ కోరారు.**
**వర్షం పడిందంటే అంతే సంగతి ఎన్నో ఇబ్బందులు.**
**ఆర్ ఎన్ బి అధికారులు వెంటనే స్పందించాలి..**
**యాచారం మండలం ఎంపీడీవో దీనిపై తగిన చర్యలు తీసుకోవాలి.**
**ఈ రోడ్డు పనులు వెంటనే వేగవంతం చేయాలి.**
**పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని డిమాండ్.**





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 24: యాచారం మండల కేంద్రంలోనిది పెండింగ్ లో ఉన్న రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలని యాచారం గ్రామ ప్రజలు రోడ్డుపైనా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. యాచారం మండల కేంద్రం నుంచి నంది వనపర్తి కి వెళ్లే మధ్య మార్గంలో రోడ్డు రాకపోవులకు తీవ్ర అంతరాయం కలుగుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపైన దుమ్ముదులి నిండు ప్రజల ఇళ్లలోకి చేరి వారి ఆరోగ్యం బారిన పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ.యాచారం మండల యూత్ అధ్యక్షులు జానీ సిపిఎం పార్టీ ఆచారం గ్రామ శాఖ కార్యదర్శి టీ.యాదగిరి మాట్లాడుతూ.యాచారం అంబేద్కర్ చౌరస్తా నుంచి నంది వనపర్తి గ్రామం వరకు 100 ఫీట్ల రోడ్డు వేస్తామని గత ప్రభుత్వ పాలకులు ఇప్పుడున్న ప్రభుత్వం చెప్తున్నారు కదా.రోడ్డు మరమ్మతులు పూర్తి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షం వస్తే రోడ్డుపైన వర్షం నీరు నిల్వ ఉంటుందని తెలిపారు రాత్రి వర్షం వచ్చినందున విపరీతమైన గుంతలలో వాటర్ నుండి రోడ్డుపైన నిలిచిపోవడం వలన రోడ్డుపైన వెళ్లి వాహనాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రోడ్డు పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అనేకసార్లు అధికారులకు విన్నవిచ్చిన చూసి అధికారుల నుండి ఎలాంటి పరిష్కారానికి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.

# డ్రైనేజీ కోసం సర్పంచ్ కి వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 27.: సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో పోచమ్మ వీధి కాలనీవాసులు నూతన డ్రైనేజీ నిర్మాణం కోసం గ్రామ సర్పంచ్ కొడిగేల రాజకుమార్ కి వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ రాజ్ కుమార్ సానుకూలంగా స్పందించి తొందరలోనే వీధిలో పర్యటించి నిర్మించడనికి కృషి చేస్తానున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులు బాసెట్టి దాసు, సతీష్, బాజన్నగారి సుభాష్, బేల్దారి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై ఎంపీడీఓ తనిఖీ

**బిసీసీ కెమెరా పర్యవేక్షణలో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహణ**



కేశంపేట, నేటి శుభోదయ: ఇంటర్ పరీక్షల సందర్భంగా కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను కేశంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రవి చంద్ర కుమార్ రెడ్డి సందర్శించారు. ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కళాశాలలో మంచినీరు, బాత్రూంలు, లైటింగ్, వాల్ క్లాక్ వంటి ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేసిన తీరు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.కేశంపేట, తలకొండపల్లి, కొత్తూరు మండలాల విద్యార్థులు ఈ కేంద్రంలో పరీక్షలు రాయనున్నందున సమయానికి కేంద్రానికి చేరుకోవాలని కోరారు. మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని హెచ్చరించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ ఏర్పాట్లు చక్కగా చేశారని ఎంపీడీఓ అభినందించారు. అనంతరం సిఎస్, డివో, ఇన్విజిలేటర్లు, ఆఫీస్ సిబ్బందితో సమావేశమై పరీక్షలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సదానందం గౌడ్, ధృవ కుమార్, రాణి మేడం, శిరీష మేడం, నాన్ టీచింగ్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు పోరాటం చేయాలి

**రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మాట ఇచ్చి**





**తప్పుకోవడంతో బీసీల్లో గందరగోళం:పాలమగులు జంగయ్య.**

రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మాట ఇచ్చి తప్పుకోవడంతో బీసీల్లో గందరగోళం ఏర్పడిందని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు పాలమాకుల జంగయ్య తెలిపారు.మంగళవారం హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లో ఉన్న సిపిఐ పార్టీ మగ్దంబవన్ కార్యాలయంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సెక్రటరీ ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావుతో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు పాలమాకుల జంగయ్య కోరారు.కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి యాదయ్య,పానుగంటి పర్వతాలు,కె.రామస్వామి,ప్రభు లింగం,బాతరాజు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కాలర్‌షిప్‌లతో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ చేయూత.....




నేరేడ్ మెట్, ఫిబ్రవరి 24:**(నేటి శుభోదయ):** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఒంటరి తల్లి లేదా తండ్రి ఆధారంగా ఉన్న విద్యార్థులకు శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆర్థిక సహాయం అందించింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. అసోసియేషన్ ప్రతినిధి సాయికిరణ్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ప్రతికూల పరిస్థితులు విజయానికి అడ్డంకులు కాదని, లక్ష్యసాధనకు పట్టుదలే మూలమని వివరించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. జేపీ మోర్గాన్ ప్రతినిధి రాజేశ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాల పెంపు దిశగా అవసరమైన కంప్యూటర్ కోర్సుల్లో తమ సంస్థ తరపున ఉచిత శిక్షణ అందించనున్నట్లు ప్రకటించారు. ఈ శిక్షణ విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చైతన్య రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రాజు మాట్లాడుతూ దాతల ఆదరణ అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మెరుగైన ఫలితాలు సాధించి, సహకరించిన వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. తమ విద్యకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన అసోసియేషన్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎర్రబోడ వెంకటేశ్వర్ల ఆలయ సమీపంలో రక్తపింజర పాము కలకలం



రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ పరిధిలోని ఎర్రబోడ వెంకటేశ్వర్ల ఆలయం సమీపంలో ఉత్కంఠభరిత ఘటన చోటుచేసుకుంది.ఆలయ వాచ్‌మెన్ నివాసంలోకి ఆకస్మికంగా ఓ రక్తపింజర పాము ప్రవేశించడం కలకలం రేపింది.వాచ్‌మెన్ రమేష్ కుమారుడు సుమారు మూడేళ్ల బాలుడు ఇంటి వద్ద ఆడుకుంటుండగా పాము అతని వైపు దూసుకెళ్లి దాడికి యత్నించడంతో,ఒక్కసారిగా పామును గమనించిన బాలుడు భయంతో అరుస్తూ తండ్రి వద్దకు పరుగెత్తి ఇంట్లోకి పాము వచ్చిందని తెలిపాడు.అప్రమత్తమైన వాచ్‌మెన్ వెంటనే చర్యలు తీసుకుని,బాలుడిని సురక్షిత ప్రదేశానికి తరలించి,పామును తరిమేందుకు ప్రయత్నించాడు.ఈ క్రమంలో పాము గాయపడగా,కొద్దిసేపటికి అది మృతిచెందింది.పెద్ద ప్రమాదం తప్పడంతో



కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.వాతావరణ మార్పుల కారణంగా పొదల ప్రాంతాల నుంచి పాములు నివాస ప్రాంతాల్లోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు.ఈ ఘటనతో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని,చిన్నపిల్లలను ఒంటరిగా బయట ఆడనివ్వకూడదని సూచిస్తున్నారు.


## మంథనిలో ఘనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



మంథని ,ఫిబ్రవరి -24 నేటి శుభోదయ: మంథనిలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సోదరులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదానం చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, ఎల్లంకి వంశీ, పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ చైర్ పర్సన్ శ్రీరశీభట్ల సంతోష, రాష్ట్ర విద్యుత్ బోర్డ్ సభ్యుడు శశి భూషణ్ కాచే, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, పార్టీ సీనియర్ నాయకులు బండ కిషోర్ రెడ్డి, మంథని సత్యం, మంథని రాకేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆశయ సాదనలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తోడుగా సోదరుడు శ్రీనుబాబు నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాలలో తోడు ఉంటున్నారని వారు గుర్తు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పని చేస్తూ,ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు దుద్దిల్ల శ్రీను బాబు అని అన్నారు. యువతకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న నిస్వార్థ సేవకుడు శ్రీనుబాబు అని వారు కొనియాడారు.

## అక్రమంగా గోవులను గోవదకు తరలిస్తున్నవాటిని రక్షించిన గోరక్షకు దళ్ సభ్యులు

**గోరక్షకు దళ్ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు వాహనం సీజ్.**



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి 24 (నేటిశుభోదయ):గుట్టుచప్పుడు కాకుండా ఓ ప్రైవేట్ వాహనంలో అక్రమంగా కమేళాకు తరలిస్తున్న గోవులను రక్షించేందుకు గో రక్షక దళ్ సభ్యులు శివరాంపల్లిలో వాహనాన్ని అడ్డుకోవడంతో తీవ్ర ఉద్విగ్నత ఏర్పడింది.గో రక్షక దళ్ సభ్యులు శివరాంపల్లి వద్ద నుండి వెంబదించిన గోరక్షక్ సభ్యులు వానాన్ని వెంబడించడంతో తపించుకొని వెళ్లే ప్రయత్తనంలో ఎదురుగ ఉన్న ఓ క్యాబ్ వాహనాన్న ట్రాక్ డ్రైవర్ ఢీకొట్టారు.అనంతరం అక్కడి నుండి వాహనం ఆపకుండా వెళ్లిపోవడంతో అరుపులు కేకలు విని ఆరంఘర్ చౌరస్థలో భారీగా జన సందోహం ఏర్పడడంతో ఎటు తప్పించుకోలేకపోయడు.ఈ విషయం క్షణాల్లో జనం కిక్కిరిసి పోయి వారానికి దారి లేకుండా అడ్డుకున్నారు.అనంతరం రంగంలోకి దిగిన గో రక్షక దళ్ సభ్యులు వాహనాన్ని పట్టుకున్న అత్తాపూర్ పోలీస్ లకు సమాచారం చేసి



చేరవేశారు.ఈసమాచారం అందుకున్న పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకొని జన సందోహనీ తొలగించే ప్రయత్నం చేశారు.ఒక వైపు రంజాన్ మాసం కావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది.ఈ మేరకు వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ సన్మానించిన మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ కంది కృష్ణకు మార్కెట్ కమిటీ అసోసియేషన్



సదాశివపేట ఫిబ్రవరి 24 నేటి శుభోదయ ప్రతినిధి : సర్దార్ వల్లభాయ్ పటేల్ గంజి మార్కెట్ వర్తక సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు నూతనంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించడం జరిగింది. మరియుమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణకు మార్కెట్ కమిటీ అసోసియేషన్ సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లు మాట్లాడుతూ మార్కెట్ గంజిలో సమస్య ఏదైనా ఉండి, తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త రమేష్, అధ్యక్షులు గుద్దేటి విశ్వేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నిజాంపురం అశోక్, సెక్రెటరీ వెన్ను ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఓదెల రవీందర్, కోశాధికారి తాటికొండ వైద్యనాథ్, కమిటీ మెంబర్లు కొత్త రమేష్, మాలే శ్రీనివాస్, బెజగం ఆంజనేయులు, ఓం ప్రకాష్ , అమ్రాది రాజప్ప, సత్యనారాయణ, తాటికొండ రాజయ్య, కాశీనాథు, బసెట్టి సిద్ధన్న, సాయిరాం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొత్త లక్ష్మణ్, కొమ్మ రమేష్ పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ చర్చ



సదాశివపేట హనుమాన్ నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 9:30 ని" అందుబాటులో ఉన్న భక్తులు సభ్యులు అందరూ కూడా దేవాలయం వద్దకు చేరుకొని దేవాలయ అభివృద్ధి పనులు పర్యవేక్షించారు

విషయం:-1)దేవాలయ అభివృద్ధి 2)దేవాలయ నిర్మాణంలో జరిగిన జమ - ఖర్చుల లెక్కలు 3) కమిటీ గురించి సభ్యులందరూ పాల్గొని దేవాలయ అభివృద్ధి పనులు అలాగే దేవాలయానికి సంబంధించిన ప్రతి విషయాన్ని మనం దేవాలయ ప్రాంగణంలో కూర్చుని చర్చించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రతి సభ్యులందరూ పాల్గొని తమ తమ అభిప్రాయాలు సూచనలు తెలియజేశారు అధ్యక్షులుసిహెచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మందిర నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొని దేవాలయ అభివృద్ధికి సహకరించగలరని మనవి ఇట్లు ఆలయ కమిటీ వీరాంజనేయ స్వామి దేవాలయం

## మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ వాసులతో ప్రత్యేక సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్ర నగర్,ఫిబ్రవరి24 (నేటి శుభోదయ):మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ వాసుల ప్రయోజనాలే మా ప్రాధాన్యత-ఎవరూ ఆందోళన చెందవద్దు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్లోని బఫర్ జోన్,నిర్మాణ అనుమతుల విషయంలో తలెత్తిన వివాదాలపై స్థానిక ఎమ్మెల్యే ప్రకష్ గౌడ్ స్పందించారు.సంబందిత అధికారులతో అయన మాట్లాడినారు.మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ నివాసితుల భవిష్యత్తు వారి పెట్టుబడులకు పూర్తి రక్షణ కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అపార్ట్మెంట్ నివాసితుల భవిష్యత్తు మరియు వారి పెట్టుబడులకు పూర్తి రక్షణ కల్పిస్తాము.బిల్డర్ చేసిన తప్పులకు అమాయకపు కొనుగోలుదారులు బలికాకూడదనేది ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు.ప్రభుత్వ ప్రత్యామ్నాయాలు బఫర్ జోన్ పరిధిలో ఉన్న ఫ్లాట్ల యజమానులకు ప్రభుత్వం తరపున రెండు రకాల ఆప్షన్లు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు.అదే విస్తీర్ణంలో వేరే సురక్షితమైన గెటెడ్ కమ్యూనిటీలో



ఫ్లాట్లను కేటాయించడం,లేదా ప్రస్తుతం మార్కెట్లో ఉన్న రేటు ప్రకారం తగిన నష్టపరిహారం చెల్లించడం.రాజకీయ ప్రలోభాలకు గురికావద్దు కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశం ఉంది,వాటిని నమ్మి మోసపోవద్దు అని ఆయన మధు పార్క్ రిడ్జ్ మధు పార్క్ రిడ్జ్ వారిని కోరారు.బాధితులందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పని చేస్తుదన్నారు.మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్లో నివసిస్తున్న నా నియోజకవర్గ ప్రజలందరికీ ఒక స్పష్టమైన హామీ ఇవ్వడానికి మీ ముందుకు వచ్చానని తెలిపారు.బిల్డర్లు నిబంధనలను అతిక్రమించి,బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేసి,మీ కష్టార్జితాన్ని ఇబ్బందుల్లోకి నెట్టడం దురదృష్టకరం అని ఆయన తెలిపారు.కానీ,ఒక బాధ్యతగల ఎమ్మెల్యేగా నేను మీకు చెబుతున్నాను మీరు ఒంటరి వారు కాదు,ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచిస్తోందన్నారు.మీ ఫ్లాట్లకు నష్టం వాటిల్లకుండా,మీకు సమానమైన విలువ కలిగిన వేరే ఫ్లాట్లను గెటెడ్ కమ్యూనిటీలో ఇప్పించడానికి లేదా మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.కొంతమంది మిమ్మల్ని భయపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు.వారి మాటలు నమ్మి మీ ఆస్తులను తక్కువ ధరకు అమ్ముకోవద్దు.భవిష్యత్తులో ఈ వివాదాస్పద స్థలాలకు సరైన ధర రాకపోవచ్చు అన్నారు.కాబట్టి ప్రభుత్వం ఇచ్చే ప్రత్యామ్నాయాలను ఉపయోగించుకోవాలని నేను కోరుతున్నాను.మీ ప్రతి పైసాకు,ప్రతి ఇటుకకు నేను జవాబుదారీగా ఉంటాను.మీకు న్యాయం జరిగే వరకు నేను మీ వెంటే ఉంటానని అభయమిస్తున్నాను.హైదర్గూడ 28.29 ఎకరాలలో ఉప్పరపల్లిలోని 3.10 ఎకరాలలో మొత్తం 10 నుండి 12 ఎకరాలలో బఫెర్ జోన్ లో ఉందన్నారు.నిర్మాణాలకు అనుమతి లేనపటికి ప్రభుత్వం వీరికి నష్టపరిహారం చేలిచుటకు సిద్దగ ఉందన్నారు.మొత్తం 44.08 ఎకరాలలో హిమాయత్సాగర్ కట్ట నుండి 500 మీటర్ లోపు ఉన్నదున నిర్మాణాలకు అనుమతి లేనపటికి ప్రభుత్వం వీరికి నష్టపరిహారం చేలిచుటకు సిద్ధంగా ఉందన్నారు.అమాయక ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలనే ఈ సత్సంకల్పంలో మీడియా సోదరుల పాత్ర అత్యంత కీలకం అన్నారు.సమాజం పట్ల మీకున్న బాధ్యతతో,ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేసి సహకరించగలరని మనస్ఫూర్తిగా కోరారు.మిత్రులారా,ఇది కేవలం ఒక వార్త మాత్రమే కాదు,వందలాది కుటుంబాల జీవితాలకు సంబంధించిన సమస్య.మీరు మీ పత్రికలు,ఛానళ్ల ద్వారా ఈ వాస్తవాలను ప్రజలకు చేరవేసి,వారికి ధైర్యాన్ని ఇస్తారని ఆశిస్తున్నాను.మీ సహకారం మాకు ఎంతో అవసరం అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.

## చిన్న పత్రికల, నియోజకవర్గ జర్నలిస్టులకు న్యాయం చేయాలి

### అడిషనల్ కలెక్టర్‌కు టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల మంజూరులో నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లు, చిన్న పత్రికలలో పనిచేస్తున్న విలేఖరులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న నియోజకవర్గ స్థాయి సీనియర్ రిపోర్టర్లు అక్రిడేషన్ ప్రక్రియలో విస్మరించబడటం బాధాకరమని పేర్కొన్నారు. చిన్న పత్రికలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు కొనసాగించాలని, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు కార్డుల మంజూరు ప్రక్రియను నిరంతరంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమర్పించిన వినతి పత్రంలో నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం, చిన్న పత్రికల విలేఖరులకు సమాన అవకాశాలు కల్పించడం, ఇప్పటికే సేవలందిస్తున్న జర్నలిస్టుల అక్రిడేషన్ రద్దు చేయకుండా పునరుద్ధరణ చర్యలు చేపట్టడం వంటి అంశాలను స్పష్టంగా ప్రస్తావించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి సమస్యను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఆవేదనను సానుకూలంగా పరిగణిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్- 2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ,కోశాధికారి అర్వపల్లి నగేష్, టీ.బీ.జే.ఎ జిల్లా కోశాధికారి కాసోజు శ్రీధర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్,పట్టణ సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు,గౌరవరపు జగదీష్,మామిడాల వీరబాబు,ఎలిసెట్టి రామకృష్ణ బాబు, వంగ పుంగమ గౌడ్, కరాటే వేణు, పాగా యేనా,భాగ్యరాజ్,సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల వేల భయాందోళన వద్దు

**బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 24: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు భయాందోళనకు గురికావద్దని బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి అన్నారు మండల పరిధిలోని ఎలిమినేడులో మంగళవారం రోజున ఆయన మాట్లాడారు ఈ నెల25 నుంచి పరీక్షలు ప్రారంభమైతాయని తెలిపారు ఇంటర్ బోర్డు నియమాలిని తప్పకుండా పాటించాలన్నారు సమయానికంటే 30 నిమిషాల ముందే పరీక్షలు కేంద్రానికి వెళ్లాలని సూచించారు అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల వద్దకు గాని టోల్ ఫ్రీ నెంబర్ గాని సంప్రదించవచ్చునన్నారు.

### జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జీడి.హన్సిని (లక్కీ)



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన జీడి.హన్సిని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్లో 12వ తరగతి చదువుతుంది. తన చిన్నతనం నుండి సర్దార్ పటేల్ స్టేడియంలో కోచ్ అక్బర్ అలీ వద్ద శిక్షణ తీసుకొని తన క్రీడా ప్రతిభతో అంచెలంచెలుగా ఆడుతూ వరుసగా మూడు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆడి జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగింది. ప్రస్తుతం ఈ నెల 24 నుండి మార్చి 1 వరకు హుగ్లీ (పశ్చిమ బెంగాల్లో) వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియ వారు నిర్వహించే 46వ జాతీయ సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనది. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి తుంబూరు సునీల్ కుమార్ హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి కరస్పాండెంట్ రవి మారుత్, స్టేడియం కోచ్ లు తల్లిదండ్రులు స్థానిక పెద్దలు హన్సినీ అభినందించారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి భారత వాలీబాల్ జట్టులో స్థానం సంపాదించాలని కోరారు.

## పసిబిడ్డను హత్య చేసిన అగ్రకుల దురంకారులను కఠినంగా శిక్షించాలి

### సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్



వనపర్తి జిల్లా నేటి శుభోదయ : చిన్నంబావి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామం జాతరలో జరిగిన దురంకార దాడుల వల్ల మరణించిన చిన్నారి మృతికి కారణంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామ జాతరలో అగ్రకుల పెత్తందారుల కుల దురహంకారుల దాడుల వల్ల మరణించిన చిన్నారి మృతికి కారణమైన వారినందరినీ అరెస్ట్ చేయాలని, బాధితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిపిఎం పార్టీ చిన్నంబావి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో అగ్ర కుల పెత్తందారుల దాడిలో మరణించిన కుటుంబనికి న్యాయం చేయడంలో స్థానిక ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న పోలీసు శాఖ అగ్ర కుల పెత్తందారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దాడి చేసిన వ్యక్తులు అధికార పార్టీ కి చెందిన వారు కావడంతో వారిని



రక్షించేందుకు పోలీసు శాఖ అన్ని రకాల ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. కుల దురహంకారుల దాడులు ఎన్నటికీ క్షమించరాదని బాధితులకు అండగా అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని అన్నారు. ఘటనకు కారకులైన వారిని తక్షణమే అరెస్టు చేసి, వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వెంకటస్వామి, ఎస్ రాములు, ఎం వెంకటస్వామి, శివ, పి రాములు, జి రాముడు, చిన్న బాలస్వామి, పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు తొలగింపు అమానుషం : సిపిఐ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కలెక్టరేట్ సమీపంలోని భూదాన్ భూముల్లో గల గుడిసెల తొలగింపు అమానుష్యమని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి తెలిపింది. యుద్ధ రంగాన్ని తలపించే రీతిలో భారీ ఎత్తున పోలీసులను మోహరించి పేదలను భయభ్రాంతులకు గురి చేశారని సిపిఐ ఆరోపించింది. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 8 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలన్నారు. గుడిసెలో తొలగింపుకు మరికొంత అవకాశం ఇవ్వాల్సిందని గుడిశ వాసుల్లో స్థానికంగా ఉండే నిరుపేదలను గుర్తించి ప్రత్యామ్నాయ స్థలాలను తక్షణం మంజూరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల గురించి పట్టించుకోకుండా ఇష్టానుసారంగా తొలగించడం వల్ల పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని సురేష్ తెలిపారు. తక్షణం ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని పేదలకు అండగా నిలిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మున్సిపల్ చైర్మన్ వనిత, కౌన్సిలర్ వీణ లకు ఘన సన్మానం



సంగారెడ్డి ఫిబ్రవరి 24 నేటి శుభోదయ ప్రతినిధి : పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి మహాసంస్థాన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, 21 వార్డు కౌన్సిలర్ తోపాజి వీణ హరీష్ సన్మాన కార్యక్రమం మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. నూతన చైర్మన్ వనిత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరి కృషి వల్లే తాను మున్సిపల్ చైర్మన్ స్థాయి వరకు ఎదిగినట్లు చెప్పారు. ఇలాంటి సహకారం కావాలన్నా అందిస్తారని పేర్కొన్నారు. ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. తన కోడలు వీణ కౌన్సిలర్ గా విజయంలో ఆర్యవైశ్యుల సహకారం మర్చిపోలేనని చెప్పారు.



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి నామ శ్రీనివాస్, కోశాధికారి ఆమెటి భాస్కర్, యువజన సంఘం అధ్యక్షుడు తోపాజి హరీష్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర జాతర లో పసిపాప మృతి మౌనం పాటించిన తలకొండపల్లి పాలకవర్గం

## నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామం మల్లన్న జాతరలో రజక (చాకలి) కుటుంబం పై జరిగిన అమానుష దాడిలో పసిపాప. మృతి చెందడం తీవ్ర విషదాన్ని మిగిల్చిందని తలకొండపల్లి గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.తలకొండపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో మృతి చెందిన చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలను గ్రామ సభలో సర్పంచ్ శేఖర్ యాదవ్ అధ్యక్షతన నూతన పాలకవర్గం, గ్రామ ప్రజలు, యువకులు, ఆ చిన్నారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కోటీశ్వర్ వార్డు మెంబర్స్ గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు

# 48 వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ ఏరియా వాసులను

## దుమ్ము, దూళి నుండి కాపాడండి, రోడ్ల మరమత్తులు చేయించండి అంటూ రాస్తారోకో




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక 48వ డివిజన్ దాణాయగూడెం పార్క్ వెళ్లే రూట్లో రోడ్లు అద్వానంగా ఉన్నాయని గుంతలు గుంతలు ఉన్నాయని అందులో దుమ్ముదులి బాగా వస్తుందని దీని సందర్భంగా అక్కడున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కొత్త జబ్బులు వస్తున్నాయని ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు తెలియజేశారు . మంగళవారం దానవాయిగూడెం వెళ్లే దగ్గర రోడ్డుపై అర్ధగంట సేపు రాస్తారోకో చేశారు దీనిపై వెంటనే మంత్రి చర్య తీసుకొని మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శాభాసు రమణ, కృష్ణ,వంగల వెంకట్, నరసింహ రావు, ఆర్ టి సి బాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

# పసికందు మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

## బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర శివాలయం లో కొంతమంది వ్యక్తుల ఘాతుకానికి బలై 2నెలల చిన్నారి మరణానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించి,భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసి) కృష్ణ డిమాండ్ చేశారు.మంగళ వారం ఖమ్మం లో జరిగిన బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ దళిత,బీసీ కుటుంబాలకు చెందిన భార్యా,భర్తల పై కిరాతకంగా దాడి చేసి,చిన్నారి మరణానికి కారణమైన వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని,బీసీ ల రక్షణకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు.బాదితుల పక్షాన నిలబడి వారికి అండగా నిలవాల్సిన పోలీసులు వారిపైనే కేసులు పెట్టడం శోచనీయం అన్నారు.చిన్నారి మృతికి కారణం అయిన వారిని శిక్షించే వరకు బీసీ సంఘాలు బాధిత కుటుంబానికి అండగా ఉంటాయని స్పష్టం చేశారు. చిన్నారి మృతి పై,గుడిలో జరిగిన ఘటన పై కుమ్మెర గ్రామం వెళ్ళి విచారణ చేసిన బీసీ కమిషన్ కు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా సంఘటన కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించేలా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు కూరాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు, కత్తి నెహ్రూ, దొడ్డా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా ప్రారంభమైన గరికపాటి ప్రవచనంలు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

మంథని ,ఫిబ్రవరి -24 నేటి శుభోదయ: పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహా రావు ప్రవచనం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మంథనిలోని మణికంఠ కళా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమానికి భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల



ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. గరికిపాటి నరసింహారావు మంథని కి ఆహ్వానించుటకు ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీలో కన్వీనర్ గా మంథని మున్సిపల్ చైర్మన్, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఒడ్నాల




శ్రీనివాస్ ప్రవళిక, ఆహ్వానితులుగా కొంతం సత్యనారాయణ, కొండ శంకర్ విజయలక్ష్మి , సభ నిర్వాహకులుగా అవధాని మోహన్ శర్మలను నియమించారు. మొదట మంత్రి శ్రీధర్ బాబు మాతృమూర్తి జయప్రద స్వామివారిని సన్మానించారు. మంత్రపురి ధర్మ ప్రచార సమితి మంథని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తుల సందడితో పండుగ వాతావరణాన్ని కలిగించింది. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మంథనిలోని మణికంఠ కళా ప్రాంగణం అయ్యప్ప ఆలయ కమిటీ భక్త బృందం పట్టణ పురవీరుల గుండా గరికపాటిని ఊరేగించారు. స్థానిక గాంధీ చౌక్ నుండి భక్త బృందంచే కోలాటాలతో వేద పండితుల వేదాధ్యయనంతో పురవీధుల నుండి శోభాయాత్రతో శోభాయమానంగా కొనసాగింది. కార్యక్రమం ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సయేందర్ రెడ్డి పర్యవేక్షించారు. వారి కుటుంబ సభ్యులను అయ్యప్ప దేవాలయ కమిటీ సన్మానించిన తర్వాత కార్యక్రమం ప్రారంభమయింది. మంథని పుర ప్రముఖులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్త బృందం అందరూ ఆహ్వానితులుగా భావించి సహకరించాలన్నారు. డాక్టర్ గరికిపాటి నరసింహారావు ఇచ్చేటువంటి సందేశాన్ని సంతృప్తిగా స్వీకరించి వెళ్ళవలసినదిగా మీ అందరిని ప్రార్థిస్తున్నాం. ఆలయ కమిటీ భక్త బృందం ఈ కార్యక్రమం నిర్వహణ జరుగును. కార్యక్రమం 24 తేదీ నాడు సాయంత్రం ఐదు గంటల నుండి మంథని. లోని గాంధీ చౌక్ ద్వారా భక్త బృందం చే కోలాటాలతో వేద పండితుల వేదాధ్యయనంతో పురవీధుల నుండి శోభాయాత్ర ఆధ్యాత్మిక వాతావరణము తలపించింది.

# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - సీఎస్ రామకృష్ణ రావు

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు.




మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్ఠంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా







తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, ఫిబ్రవరి 24 నేటి శుభోదయ ప్రతినిధి : జిల్లాలో రేపటి నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు మరియు మార్చి 14 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. పరీక్షల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్




పి. ప్రావీణ్య, జిల్లాలో పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సీఎస్‌కు వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లావ్యాప్తంగా 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 54 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 22 మంది అదనపు సూపరింటెండెంట్లు, 54 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 17,762 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 18,224 మంది విద్యార్థులు హాజరు కానుండగా, జిల్లాలో మొత్తం 35,986 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మార్చి 14 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 24,657 మంది విద్యార్థులు హాజరుకానున్నారనీ ,ఈ పరీక్షల కోసం 123 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, పరిశుభ్రత, నిరంతర విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేసామని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని సూచించామని, సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, డీఈవో వెంకటేశ్వర్లు, డిఐఈఓ గోవింద్ రామ్, డిటిఓ కవిత, జడ్పీ సీఈవో, డిపిఓ జానకి రెడ్డి, డిఎంఎల్‌హెచ్ఓ వసంత్ రావు, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జోగిపేట మున్సిపల్ చైర్మెన్ సన్మానం చేసిన జర్నలిస్ట్ నాయకులు



ఆందోల్ జోగిపేట ఫిబ్రవరి 24 నేటి శుభోదయ ప్రతినిధి : మున్సిపల్ చైర్మెన్ గా ఎన్నికైన యస్ కృష్ణారెడ్డి కి మంగళవారం జోగిపేట లోని వారి స్వగృహంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యములో ఘనముగా సన్మానం చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ యస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యులో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది జోగిపేట పట్టణ అభివృద్ధికి మీవంతు సహాయ సహకారం వుండాలి మీ సలహా సూచనలతో పట్టణ అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు జోగిపేట పట్టణాన్ని పారిశుధ్యమైన పట్టణంగా ,జిల్లాలోనే ఆదర్శవంతమైన మున్సిపల్ గా తీర్చిదిద్దడమే నా ధ్యేయం అన్నారు మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం పట్టణాన్ని సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది పట్టణ రూపురేఖలు మారుస్తాను ప్రజల ఆశీర్వాదంతో నిరంతరము మీ సేవకై అందుబాటులో ఉంటాను అని అన్నారు ఈ కార్యక్రమములో మాజీ కో ఆప్షన్ మెంబర్ అల్లే శ్రీకాంత్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆనంద్ వర్ధన్ ఆందోల్ నియోజక వర్గ అధ్యక్షులు భూమయ్య ,ఆందోల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిపల్లి యాదగిరి,ఆందోల్ మండల అధ్యక్షుల అల్లే మహేష్ టేక్మల్ అధ్యక్షులు ధనుంజయ్,నర్సింలు,ఉల్వల రాజు, నాయకులు రాజేందర్,సుమన్,అశోక్, లయక్ అలీ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివచార్య మహస్వామి జన్మదినోత్సవా వేడుకల పత్రికవిష్కరణ



సదశివపేట ఫిబ్రవరి 24 నేటి శుభోదయ ప్రతినిధి : మండలంలోని తంగేడుపల్లి గ్రామ శివారులో ఎంతో ఆహ్లాద వాతావరణంలో కొలువైన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీశ్రీ గురుగంగాధర మహాస్వామి ఆశ్రమ మఠఅధిపతి ష" బ్ర"108 శ్రీశ్రీ శ్రీ శివయోగి శివచార్య మహాస్వామి 31 వ జన్మదినోత్సవ వేడుకలు శ్రీ పరాభవ నామ సం॥ చైత్ర శు॥ తదియ 22-03-2026 ఆదివారంనాడు సాయంత్రం 4 గం,లకు నిర్వహించే కార్యక్రమం యొక్క పత్రికవిష్కరణ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివచార్య మహాస్వామి, స్థానిక సదశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, వీరశైవ సమాజ జిల్లా అధ్యక్షుడు ఇప్పుపల్లి నర్సింలు, వీరశైవ



సమాజం సభ్యులు ,సాద్భక్తుల చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ మార్చి 22వ తేదీ ఆదివారం నాడు పూజ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి అప్ప జన్మదినోత్సవం కార్యక్రమం సాయంత్రం 4 గం ఉంటుందని కావున సద్భక్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజ అప్ప గారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని ఆవనించారు. అనంతరం జన్మదినోత్సవ వేడుకల సవాస్థలం యొక్క భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

## ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు..

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి ఫిబ్రవరి 24 నేటి శుభోదయ ప్రతినిధి : ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో, పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచకూడదని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులుగా తిరగడం నిషేధమని స్పష్టం చేశారు. ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఇతర ఎవరూ కూడా పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, తమ తమ పరిధిలోని ప్రతి పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేకంగా సందర్శించి కనీస వసతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు. పరీక్ష సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఎగ్జామ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలని, ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు మరియు పరీక్ష అనంతరం పోస్టాఫీసుకు తరలించే వరకు ఎస్కార్ట్ ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల లోపల ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణ పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలు




హైదరాబాద్ , నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర డి జి పి శివ ధర్ రెడ్డి సమక్షంలో మావోయిస్టు అగ్ర నేతలు మావోయిస్టు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి ఇలియాస్ చేపేజీ అలియాస్ కుమ్మి దాదా, సెంట్రల్ కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ బడే చొక్కారావు ఏలియాస్ దామోదర్, స్టేట్ కమిటీ మెంబర్ నూనె నరసింహారెడ్డి ఎలియాస్ గంగన్న అలియాస్ సన్ను మంగళవారం లొంగిపోయారు. ఏడాది మార్చి 31 నాటికి మావోయిస్టు



దేశంగా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి ఆపరేషన్ కగార్ కొనసాగిస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీకి చెందిన నలుగురు నేతలు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డి జి పి మాట్లాడుతూ మావోయిస్టు ఉద్యమం తెలంగాణ లోనే ఆఖరి దశకు వచ్చిందన్నారు. ఈ పరిణామంతో పార్టీ అత్యున్నత స్థాయి సంస్థ గత నిర్మాణం, తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో చేరిపోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ఈ నలుగురు అజ్ఞాతం వీడినట్లు తెలిపారు. వీరిపై ఉన్న 90 లక్షల రివార్డు డిడి రూపంలో



డిజిపి అందజేశారు. ప్రస్తుతానికి తెలంగాణకు చెందిన 11 మంది మాత్రమే మావోయిస్టు పార్టీలో ఉన్నారన్నారు. వీరిలో సెంట్రల్ కమిటీకి చెందిన ఇద్దరు, ప్లేటు కమిటీ సభ్యులు ముగ్గురు, డివిజన్ కమిటీ సభ్యులు నలుగురు ఉన్నారన్నారు. మీరు కూడా లొంగిపోవాలని డి జి పి శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# తిరిగి అతిధుల రాకడ

(ఏనిగండ్ల శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్ట్) ఖమ్మం, నేటి శుభోదయ ::: దశాబ్దాలుగా విదేశీ అతిథులు వివిధ రకాల సైబీరియా కొంగలరాకతొ ఖమ్మం గ్రామీణ మండలం చింతపల్లిలో ఏటా సందడి నెలకొనేది. ముఖ్యంగా ఎర్ర కాళ్ళకొంగలు వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి జనవరి నెలలో ఈ గ్రామానికి వచ్చి గూళ్లు నిర్మించుకొని సంతానాన్ని వృద్ధి చేసుకొని జూన్ జూలై నెలల్లో సొంత ప్రాంతానికి తరలిపోయేవి. కొన్నేళ్లుగా గ్రామంలో చెట్లను నరికి వేయడం, చెరువు పరిసర ప్రాంతాల్లో ఆవాసాలు పెరగటం, పంటల రక్షణ కోసం బాంబులు పేల్చడం కోతుల బెడద పెరగడం తదితర కారణాలతో విదేశీ పక్షుల రాకడ గత నాలుగు సంవత్సరాలుగా పూర్తిగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో అటవీ అధికారులు గ్రామాన్ని తమ పరిధిలోకి తీసుకున్నారు. చెట్లను నరికివేయకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించడంతోపాటు కోతులను దూర ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్నాలు చేశారు. ఫలితంగా ఈ ఏడాది విదేశీ పక్షులు మళ్లీ ఈ ఊరిలో వాలి సందడి చేస్తున్నాయి. సైబీరియా నుండి వేల మైళ్ల దూరం ప్రయాణించి చింతపల్లి గ్రామానికి దశాబ్దాలుగా వలస వస్తున్న అరుదైన పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) సంరక్షణపై ఖమ్మం జిల్లా అటవీ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ ఎఫ్‌డీఓ కృష్ణ ప్రసాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావులతో కలిసి ఇటీవల చింతపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. అధికారులు బైనాక్యులర్ల సహాయంతో పక్షుల ఆవాసాలను, గూళ్లు కట్టుకున్న తీరును ఆహార లభ్యతను నిశితంగా పరిశీలించారు. పక్షులు సురక్షితమైన వాతావరణంలో ఉన్నందుకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప



సర్పంచ్, గ్రామస్తులతో కలిసి పక్షుల వలస చరిత్ర, ప్రకృతి సమతుల్యతలో వాటి పాత్రపై చర్చించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, పక్షుల రక్షణకు సంబంధించి గ్రామస్తులు నియమాలను పాటించాలని కోరారు. చెట్ల నరికివేత నిషేధం. పక్షులు నివసించే చెట్లను నరకడం లేదా కొమ్మలు విరగ్గొట్టడం చట్టరీత్యా నేరం శబ్ద కాలుష్యం వద్దు. పక్షులను భయపెట్టేలా రాళ్లు వేయడం, పెద్దగా అరవడం లేదా బాణసంచా కాల్చడం చేయకూడదు. దూరం పాటించండి. గూళ్ల వద్ద సెల్ఫీలు దిగడం, పక్షులకు అతి సమీపంలోకి వెళ్లడం వంటివి చేయకూడదు. సమాచారం అందించండి. గాయపడిన పక్షులు లేదా నేల రాలిన గుడ్లు కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయండి. చెరువు అభివృద్ధి భవిష్యత్ ప్రణాళిక. చింతపల్లి చెరువు అభివృద్ధికి అటవీ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని డీఎఫ్ఓ తెలిపారు. ముఖ్యంగా చెరువు సమీపంలో ఉన్న సీఏ ల్యాండ్‌ను రాబోయే రోజుల్లో ఈ కొంగలకు మరింత అనువైన సహజ ఆవాస ప్రాంతంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

### గ్రామస్తులు పాటించవలసిన జాగ్రత్తలు:

కోతుల సమస్యను తగ్గించడంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమైనది రోడ్లపై లేదా ఇంటి ముందు కోతులకు ఆహారం వేయడం వల్ల అవి మనుషులపై ఆధారపడటం అలవాటు చేసుకుంటాయి. ఇది వాటిని మరింత దూకుడుగా మారుస్తుంది. తిని పారేసిన ఆహార పదార్థాలను రోడ్లపై వేయకుండా, మూత ఉన్న డబ్బాల్లో ఉంచాలి. కోతుల కారిడార్లు. కోతులు రాకుండా గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవడం. పక్షుల ఆవాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా గ్రామస్తులు సహకరించాలని కోరారు. అలాగే, స్థానికులు కోరిన విధంగా గ్రామంలోని కోతుల సమస్య పరిష్కారానికి అటవీ శాఖ తరపున ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తక్షణ చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ హామీ ఇచ్చారు. మన గ్రామాన్ని నమ్ముకుని వేల మైళ్ల దూరం నుండి వచ్చిన ఈ పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) అతిథులను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

## అక్రమ రవాణా నివారించడం లో అంగన్వాడీ టీచర్స్ పాత్ర చాలా కీలకం

### జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ విజేత వెల్పుల సీడీపీఓ వీర భద్రమ్మ, ప్రజ్వల సమన్వయ కర్త సురేష్ కుమార్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఖమ్మం సమన్వయం తో అంగన్వాడీ టీచర్స్ కీ మనుషుల అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పైన రెండు రోజుల శిక్షణ కార్యాక్రమం ను జిల్లా సంక్షేమ అధికారి విజేత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ఒక అంతర్జాతీయ సమస్య, ముఖ్యంగా మహిళలు, అమ్మాయిలు దీని బారిన పడుతున్నారు. ప్రేమ పెళ్లి ఉద్యోగం సినిమా అవకాశాలు డబ్బు ఆశ చూపి అమ్మాయిలను మోసం చేసి వేరే ప్రదేశాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాల్లో



అమ్మివేస్తున్నారు. అక్కడ వారు అత్యంత దారుణంగా హింస కు గురి అవుతున్నారు. ఒక మహిళా ఇలాంటి వాటిని తట్టుకునే శక్తి ఉంటుందా, ఇలాంటి వాటిని చూసి ఉపేక్షించకుండా వెంటనే రిపోర్ట్ చేయాలి, ప్రతి అంగన్వాడీ టీచర్ అక్రమ రవాణా పై అవగాహనా పెంచుకుని నివారించడానికి ప్రయత్నం చేయాలి అని అన్నారు. సీడీపీఓ వీర భద్రమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ పాత్ర సమాజ అభ్యున్నతికి ఎంతో అవసరం అని, మన పరిధిలోని మహిళలు, అమ్మాయిలు జాగ్రత్త గా ఉండేలాగా అవగహన కల్పించాలి, ముఖ్యంగా సైబర్ ట్రాఫికింగ్ ద్వారా సోషల్ మీడియా గేమ్స్ లాంటి వాటి ద్వారా మోసం చేయబడుతున్నారు. ఏదైనా జరిగినప్పుడు భయపడకుండా ఎలా, ఎవరికి సమాచారం ఇవ్వాలి అనేది తెలుసుకుని అప్రమతంగా ఉండాలని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పించాలి అని అన్నారు. ప్రజ్వల సంస్థ సమన్వయ కర్త సురేష్ కుమార్ మాట్లాడుతూ సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా, శిక్షణ కార్యక్రమం లను నిర్వహిస్తున్నము. ఈ శిక్షణలో అక్రమ రవాణా మరియు సైబర్ ట్రాఫికింగ్ ఎలా జరుగుతుంది, అమ్మాయిలను ఎలాంటి హింసకు గురి చేస్తున్నారు. అనే అంశాలు, అదేవిదంగా చట్టాలు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రీవెన్షన్ యాక్ట్ (ఐటిపిఏ) పోక్సో యాక్ట్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ (పిసిఎంఏ) జూవెనల్ జస్టిస్ యాక్ట్ (జేజేఏ) లాంటి చట్టాలు, 1098 (చైల్డ్ లైన్) 100 (పోలీస్) 181 (మహిళా హెల్ప్ లైన్) 1930 (సైబర్ ట్రాఫికింగ్) ల గురించి వివరిస్తూ అంగన్వాడీ టీచర్సగా సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా నిరోదానికి సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సూపర్ వైజర్ లు ప్రజ్వల సిబ్బంది అనిల్ కుమార్, మితాళి రాజ్ ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి

### - స్పీకర్ అయ్యన్నపాత్రుడు





అమరావతి, నేటి శుభోదయ ::: చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కోసం మంగళవారం 510 మంది విద్యార్థులు ఏపీ శాసనసభను సందర్శించారు. పది రోజులుగా సాగుతున్న ఈ విజ్ఞాన యాత్రలో ఇప్పటివరకు 93 పాఠశాలల నుండి 3,311 మంది విద్యార్థులు అసెంబ్లీని వీక్షించారు. సభా విరామ సమయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విద్యార్థులతో ముచ్చటించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులకు త్వరలో పోలవరం ప్రాజెక్టు చూసే అవకాశం కల్పిస్తామన్నారు. యువత కేవలం ఉద్యోగాలతో కుటుంబానికే పరిమితం కాకుండా, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మదర్ డైరీ పాలక వర్గం భేటీ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 ( నేటి శుభోదయ)మదర్ డైరీ కి ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుంది మదర్ డైరీ పాలక వర్గం మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో భేటీ అయ్యారు. ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ,దేవర కొండ ఎమ్మెల్యే బాలు నాయక్ నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ,విజయ డైరీ గుత్తా అమిత్ రెడ్డి గారు,ఈ భేటి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్ముల్ మదర్ డైరీ సంస్థ ప్రస్తుత స్థితిగతులను ముఖ్యమంత్రికి వివరించారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వహణ, రైతులతో అనుసంధానం, పాలు సేకరణ వ్యవస్థ, ఉత్పత్తుల విస్తరణ, మార్కెటింగ్ వ్యూహాలు మరియు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై చర్చ జరిగింది.దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మదర్ డైరీ అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.




## మొక్కజొన్న రైతుకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలి

### - మాజీ జెడ్పీటిసి బానోతు కొండ.

### అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటల పరిశీలన.



బోనకల్ **(నేటి శుభోదయ):** బోనకల్ , ఫిబ్రవరి 24 :: బోనకల్ మండలం లో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండల వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్న వేల ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగింది. మంగళవారం అఖిలపక్ష పార్టీ ల ఆధ్వర్యంలో బోనకల్ గ్రామానికి చెందిన గుగులోతు వెంకా దెబ్బతిన్న మొక్కజొన్న పంట పొలాన్ని పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ జడ్పీటిసి బానోతు కొండా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం రైతుల పాలిట శాపంగా మారిందని, ఒక ఎకరానికి సుమారు 50 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు కంట కన్నీరు మిగిలిందని, అన్నారు. జరిగిన పంట నష్టం పై ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి, ప్రతి ఎకరాకు 40,000 నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, గడ్డి కొప్పుల పుల్లయ్య, బిజెపి నాయకులు గంగుల నాగయ్య, గుగులోతు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు మరీదు శేషు, తెలుగుదేశం నాయకులు గంగుల శ్రీను, బాధిత రైతులు పాల్గొన్నారు.



## రావూరి దంపతుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల చిత్ర పటాలకు పాలాభిషేకం



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ జిల్లా నాయకులు రావూరి సైదాబాబు, 15 వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదాబాబు ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఇటివల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఖమ్మం నగరంలో టీటీడీ దేవస్థానం నిర్మాణం కొరకు 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని 15 వ డివిజన్ కార్పొరేషన్ పరిధిలో గల భూమి ని కేటాయించినందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, ఈ దేవాలయ నిర్మాణం కొరకు పట్టుబట్టి సాధించిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, వేపకుంట్ల సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు గ్రామస్తుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా డివిజన్ కు టిటిడి కి చెందిన దేవాలయం నిర్మాణం కోసం త్యాగం చేయడం మా అదృష్టం అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రావూరి కరుణ సైదాబాబు, సంక్రాంతి నాగేశ్వరరావు, పగడాల మల్లేష్, జొన్నలగడ్డ వెంకన్న, ఎర్రబోయిన గోవిందు, ముర్రి మేకల కోటయ్య, గుండె ఆదినారాయణ, గౌని గోవర్ధన్, బర్ల కోటేష్, పత్తిపాటి వీరయ్య, సామినేని రాంబాబు, వెనిగండ్ల సత్యనారాయణ, వెనిగండ్ల నాగేశ్వరరావు, సామినేని సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఫెర్టి లైజర్స్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

## నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు.

### జిల్లా వ్యవసాయాధికారి హెచ్చరిక.



ఏన్కూర్, నేటి శుభోదయ(ఎమ్మెస్ గోపాలరావు):: ఏన్కూర్ మండలంలో పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి డి. పుల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, అమ్మకపు బిల్లులు, గడువు ముగిసిన పురుగుమందుల నిల్వలను పరిశీలించి, వ్యవసాయ శాఖ నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులతో సమావేశమై ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ, పంట నమూనా నమోదు కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఈ రెండు కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందాలంటే నమోదు సమగ్రంగా ఉండాలని తెలిపారు. యూరియా బుకింగ్ విధానం పై రైతులతో చర్చించి, ఎరువుల సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు అవసరమైన ఎరువులను ముందుగానే బుక్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ఏడీఏ టి. కరుణశ్రీ, మండల వ్యవసాయాధికారి నరసింహరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, కరుణాకర్, అశోక్, భాగ్యలహరి, నవ్య, భవ్య, తదితరులు పాల్గొన్నారు.




# నోముల గ్రామంలో దారుణం చోటుచేసుకుంది

## భార్య ను గొడ్డలితో హతమార్చిన భర్త బాబు.

## హత్య అనంతరం మంచంపై గొడ్డలి వదిలేసి పారిపోయిన బాబు.





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 24: మంచాల మండల కేంద్రంలో నోముల గ్రామంలో చోటు చేసుకున్న సంఘటన ఇది మంచాల మండలం సిఐ మాట్లాడుతూ,బాబు, కోడలు రూమ్ లోకి వెళ్లడాన్ని అదునుగా చేసుకున్న బాబు డోర్ వేసి.హాల్ నిద్రిస్తున్న బాబు భార్య అమృత ను గొడ్డలి తో హత చేసినట్లు మంచాల సి ఐ మధు తెలిపారు. చుట్టుపక్కల వారు చూసి పోలీసులకు సమాచారం అందించిన గ్రామస్తులు. మంచాలలోని పరిధిలోని నోముల గ్రామంలో ఇంట్లో నిద్రస్తున్న అమృతను గొడ్డలితో నరికి చంపిన భర్త బాబు మంచాల సి ఐ మధు తెలిపిన వివరాల ప్రకారం నోములకి చెందిన మధర్మోని బాబు మధ్యాహ్నం తన భార్య అమృతను మద్యం మత్తులో కిరాతకంగా గొడ్డలితో నరికి చంపాడు. ఈ ఘటనకు ముందు వారి రూమ్ లోకి వెళ్లడాన్ని అదునుగా చేసుకొని గదికి బేడం వేసి ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు సి ఐ మధు తెలిపారు. ఇంట్లో చప్పుడు కావడం తో బాబు కోడలు ఎంత పిలిసిన మామ అత్త డోర్ తీయక పోవడం తో బాబు కొడుకు కోడలు ఫోన్ చేసి విషయం చెప్పగా , తన కొడుకు ఇంటి ప్రక్కవారికి సమాచారం ఇవ్వగా చుట్టుప్రక్క వారు పోలీసు లకు కు సమాచారం అందించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# మక్తల్ వేదికగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్టుకు రన్నర్ కప్,

## అగిర్యాల గ్రామానికి చెందిన మోహద్. ఆదీబ్, ప్రవీణ్ అద్భుత ప్రదర్శన,



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 23: రాష్ట్ర స్థాయిలో జరిగిన సీఎం కప్ 2025-26 --రెండవ ఎడిషన్ కబడ్డీ పోటీల్లో రంగారెడ్డి జిల్లా జట్టు రన్నర్-కప్‌గా నిలిచి గర్వకారణమైంది. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 20 నుండి 23 వరకు మక్తల్ నారాయణపేట జిల్లాలో ఘనంగా నిర్వహించారు ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో 33 జిల్లాల నుండి 66 జట్లు పాల్గొనగా సుమారు 1200 మంది ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శించారు పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి రంగారెడ్డి జిల్లా తరపున పాల్గొన్న కొందుర్గు మండలం,అగిర్యాల గ్రామానికి చెందిన ప్రతిభావంతులైన కబడ్డీ ఆటగాళ్లు మోహద్.ఆదీబ్ ప్రవీణ్ రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ఆటతీరు కనబరిచి జట్టును విజయపథంలో నడిపించారు వారి సమన్వయం ధైర్యసాహసం చురుకుదనం ఫైనల్ మ్యాచ్ వరకు జట్టును తీసుకెళ్లింది చివరికి జట్టు రన్నర్-కప్ గా నిలిచి గౌరవప్రదమైన స్థానం సాధించింది గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి చేరుకుని ఈ స్థాయిలో ప్రతిభ చూపించడం విశేషం ఈ విజయంతో అగిర్యాల గ్రామం,కొందుర్గు మండలం, రంగారెడ్డి జిల్లా క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందాయి స్థానిక ప్రజాప్రతినిధులు క్రీడాభిమానులు మరియు గ్రామస్తులు ఈ సందర్భంగా మోహద్.ఆదీబ్ మరియు ప్రవీణ్‌కు హార్దిక అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# విజయీభవ ఇంటర్మీడియట్ విద్యార్థులకు

# శుభాకాంక్షలు నవీన్ రెడ్డి

## ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 24 : రేపటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.విద్యార్థులు ఈ దశ వరకు చేరుకోవడం మీ కృషి, పట్టుదల ఫలితం,పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనండి,ప్రశ్నపత్రాన్ని శాంతంగా చదివి,సమయాన్ని సక్రమంగా వినియోగించండి.మీకుతెలిసిన విషయాలను ఆత్మవిశ్వాసంతో రాయండి. ఒత్తిడికి లోనుకాకుండా, సానుకూల దృక్పథంతో ముందుకు సాగండి. మీ కృషికి తగిన ఫలితాలు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ భవిష్యత్తు విజయాలతో నిండిపోవాలని ఆశిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలియజేశారు.

# ట్రస్మా ఖమ్మం డివిజన్ గౌరవ సలహాదారులుగా గీతాంజలి అప్పారావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు ఖమ్మం డివిజన్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ట్రస్మా కు గౌరవ సలహాదారులుగా ఎన్నికయ్యారు. న్యూ విక్టరీ పాఠశాలలో జరిగిన ట్రస్మా డివిజన్ సమావేశంలో టీవీ అప్పారావును గౌరవ సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం డివిజన్లో దాదాపు వందకు పైగా ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయి. మూడు దశాబ్దాలకు పైగా విద్యాసంస్థ నిర్వాహకులుగా, అపార అనుభవం గల టీవీ అప్పారావు ట్రస్మా పటిష్ట నిర్వహణకు నిరంతరం వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. పాఠశాలల కరస్పాండెంట్లను వ్యూహాత్మకంగా సమన్వయం చేస్తూ ట్రస్మాను రాష్ట్రస్థాయిలో గౌరవ ప్రతిష్టలు పొందేలా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. గీతాంజలి కరస్పాండెంట్ గా టీవీ అప్పారావు తమ పాఠశాల విద్యార్థులను జాతీయ, రాష్ట్రస్థాయి లో ప్రతి సంవత్సరం రాణించేలా తీర్చిదిద్దుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాస్థాయిలో అగ్రగామిగా ఉండేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. దీంతోపాటు పాఠశాల నిర్వాకులుగా పలు జాతీయ, రాష్ట్రస్థాయి పురస్కారాలను ప్రతి సంవత్సరం సొంతం చేసుకుంటూ జిల్లాలోనే ఆదర్శ విద్యా సంస్థగా పాఠశాల డైరెక్టర్లు టి పద్మ, టి అరుణ్ లతో కలిసి ఉన్నత స్థాయిలో గీతాంజలి విద్యా నికేతన్ ను తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా గౌరవ సలహాదారులుగా ఎన్నికైన సందర్భంగా టీవీ అప్పారావు మాట్లాడుతూ ఖమ్మం డివిజన్ ప్రైవేట్ పాఠశాల సంఘం అభివృద్ధికి గాను పూర్తిస్థాయిలో తన సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు గుర్రం కాంతారావు, ట్రస్మా రాష్ట్ర నాయకులు ఐ వి రమణారావు, ఎండి అజారుద్దీన్, కొండపల్లి శశిధర్ రెడ్డి, ఖమ్మం డివిజన్ ట్రస్మా అధ్యక్షులు ఎండి జాఫర్ మతిన్, సెక్రటరీ సూరిబాబు, ట్రెజరర్ మోహన్ రెడ్డి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గౌరవ సలహాదారులుగా ఎన్నికైన టీవీ అప్పారావును పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు అభినందించారు.

# ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

## - నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

## ఏకాగ్రతతో లక్ష్యంతో చదవండి..విజయం సాధించండి విద్యార్థులకు పిలుపు



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 24(నేటి శుభోదయ):రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలోని విద్యార్లు నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ పరీక్షలు పునాది వంటివని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. పరీక్షలు అంటే భయం వద్దని,ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని ఆయన సూచించారు.ఏకాగ్రతతో చదివి ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రాయాలని కోరారు.రంగారెడ్డి జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి మన జిల్లాకు,మీ తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు ఎన్నో కష్టాలకోర్చి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశయాలను గుర్తుంచుకుని, క్రమశిక్షణతో పరీక్షలు పూర్తి చేయాలని హితవు పలికారు.ఈ సందర్భంగా మండల అధికారులను,పరీక్షా కేంద్రాల నిర్వాహకులను కోరుతూ.. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు,వెలుతురు వంటి కనీస వసతులు కల్పించాలని ఆయన కోరారు.

# మున్సిపల్ చైర్మన్- కమిషనర్ కు ఫిర్యాదు

## 6 వ వార్డ్ కౌన్సిలర్ శ్రీలత - క్రాంతికుమార్




మంథని,ఫిబ్రవరి -24 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట్ 6వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి కొందరు ఆకతాయిలతో కలిసి అక్కడ ఉన్న అధికార పార్టీకి చెందిన నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత- క్రాంతికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆమె మున్సిపల్ కమిషనర్ మనోహర్, చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ లకు వివరించారు. బోయిన్ పేట్ ఇందిరమ్మా ఇండ్ల లబ్ది దారులను తప్పుదోవ పట్టిస్తూ స్థానిక కౌన్సిలర్ కు వీటి విషయంలో ఎలాంటి సంబంధం లేదని మొత్తం మేమే చూసుకుంటాము అని వాట్సప్ గ్రూపుల్లో పోస్టులు పెడుతున్నట్లు వారికి తెలిపారు. అంతేకాకుండా ఇల్లులు కట్టే మేస్త్రి కి సంబంధిత అధికారులకు నేరుగా పోస్టులు పెడుతున్నారని ఆమె ఆరోపించారు. స్థానిక బడా నాయకులతో ఫోన్ లు చేపించి ఇక్కడ ఎలాంటి ఇల్లులు కట్టొద్దు మీరు రావద్దు అని ఎవరి ఇల్లులు వారే స్వంతగా కట్టుకోవాలి అని బెదిరింపులకు గురిచేస్తూన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖతాయిలతో కలసి బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై ప్రత్యేక ధ్రుష్టి పెట్టి బోయిన్ పేట్ గ్రామ ప్రజల గౌరవాన్ని కాపాడాలని ఆమె కోరారు. ఈ విషయం మంథని ముస్సిపల్ చైర్మన్, కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి నట్లు ఆమె తెలిపారు. వెంటనే స్పందించిన చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఇలాంటివి సహించేది లేదని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని తెలపడం సంతోషం కలిగించిందన్నారు. ప్రతి ఒక్క కౌన్సిలర్ గౌరవాన్ని కాపాడుతామని మున్సిపల్ చైర్మన్ తెలిపినట్లు 6 వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత - క్రాంతి కుమార్ వివరించారు.

# ఆయిల్ పామ్, కూరగాయ పంటల సాగు ద్వారా ఆర్థికాభివృద్ధి

## అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త మజ్జిగ శ్రీనివాస్



ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ :::రైతులు ఆయిల్ పామ్‌తో పాటు కూరగాయలను అంతర పంటలుగా సాగు చేసి ఆదాయం పెంచుకోవాలని అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త మజ్జిగ శ్రీనివాస్ అన్నారు. కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత, సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించబడింది. కార్యక్రమానికి అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త మజ్జిగ శ్రీనివాస్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, వైరా ఉద్యాన అధికారి ఆకుల వేణు, బాసిత్ నగర్ గ్రామ సర్పంచ్, వ్యవసాయ అధికారి తారదేవి, ఆయిల్ ఫెడ్ డిప్యూటీ మేనేజర్ శంకర్, ఏ.ఇ.ఓ.లు, హెచ్ఈఓ లు, గ్రోమోర్ ప్రతినిధులు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. అశ్వారావుపేట శాస్త్రవేత్త మజ్జిగ శ్రీనివాస్, మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలో అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలపై వివరించారు. ముఖ్యంగా ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, ఆల్ఫా గెలల కోత సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నదని, రాబోయే 30--40 సంవత్సరాలపాటు ఈ పంటకు స్థిరమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ సాగుతో పాటు కూరగాయలలో అంతర పంటలు చేపట్టి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. వైరా ఉద్యాన అధికారి ఆకుల వేణు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయిల్ పామ్, కూరగాయ పంటల సాగు ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి పెరిగినట్లు అధికారులు తెలిపారు.




# సమవర్ధవంతంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అమలుకు కృషి

## జిల్లా నోడల్ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్

## పీజీఆర్ఎస్ సిబ్బందికి ప్రాథమిక శిక్షణ తరగతులు

## ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవాలాందించాలని సూచన



రంపచోడవరం, నేటి శుభోదయ ::: ఏజెన్సీ ప్రాంతం పోలవరం జిల్లాలో గిరిజనులకు సంతృప్తికర స్థాయిలో సేవాలందించడానికి రంపచోడవరం కేంద్రంగా జిల్లా పీజీఆర్ఎస్ సెల్ ఏర్పాటు చేసామని ద్వామా ఏపీడీ, జిల్లా నోడల్ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలందరు ఉపయోగించుకువాలని అన్నారు. పీజీఆర్ఎస్ వేదికకు ఇచ్చే ప్రతి ఫిర్యాదు ఆన్లైన్ చేసి, ఫిర్యాదు దారుడికి రసీదు ఇచ్చి అదేరోజు సంబంధిత శాఖా అధికారులకు గడువులోపు సమస్యను పరిష్కరించమని ఫిర్యాదు ధరఖాస్తు పంపడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు సకాలంలో పరిష్కారం అవుతున్నాయా లేదా అని, మరి ముఖ్యంగా ప్రజలు ఆశించే స్థాయిలో పరిష్కారం అవుతున్నాయా లేదా అని పిజీఆర్ఎస్ సెల్ నిరంతరం సమీక్షిస్తుందని అలాగే ప్రజలకు సహకారంగా సిబ్బంది సేవలు అందిస్తారని శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. పిఎంఆర్సిలో ఏర్పాటు చేసిన సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో పీజీఆర్ఎస్ సమర్థవంతంగా అమలు చేయడానికి శ్రీనివాస విశ్వనాథ్ పలు సూచనలు చేసారు. సమీక్షలో డిప్యూటీ తాసిల్దార్ , సహాయ నోడల్ అధికారి సరిత, వీరన్న, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విద్యార్థులను నైపుణ్యత లో ప్రపంచ స్థాయికి తీసుకెళ్తాం

## మంత్రి వివేక్ వెంకట స్వామి,

## ఇండియా స్కిల్స్ 2025-26 రిజనల్ కాంపిటీషన్,

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం,

## ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వివేక్ వెంకట స్వామి,




షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 23: రంగారెడ్డి జిల్లా నందిగామ కన్హా శాంతి వనం లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఇండియా స్కిల్ రిజనల్ కాంపిటిషన్ 2025-26 నేడు ముగింపు కు చేరుకుంది ఈ ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మంత్రి గడ్డం వేవేక్ వెంకట స్వామి హాజరయ్యారు ఈ కాంపిటిషన్ లో సౌత్ ఇండియా లోని 5 రాష్ట్రలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తమిళనాడు, కర్ణాటక, కేరళ,రెండు కేంద్రపాలిత ప్రాంతాలు పూదుచేరి,లక్ష ద్వీప్ లకు చెందిన 300 మందికి పైగా పాల్గొన్నారు. కాంపిటీషన్ లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు నగదు ప్రోత్సాహం అందజేశారు గెలుపొందిన విద్యార్థులను త్వరలో జరగబోయే అంతర్జాతీయ కాంపిటీషన్లకు పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ యువత విద్యతో పాటు ఏదో ఒక కొత్త రంగం లో నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు యూనియన్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఒక మంచి కాంపిటిషన్ ఏర్పటు చేశారన్నారు రాబోయే తెలంగాణలోని యువతను నైపుణ్యం నేర్పించి అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు 120 నూతన అడ్వాన్స్ స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ సెంటర్ల ద్వారా నూతనంగా ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన యువత సిద్ధంగా ఉంటుందన్నారు,



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభ ఆశీస్సులు

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కేకే కృష్ణ,



షాద్‌నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఫిబ్రవరి 23: రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కేకే కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వంటివని పేర్కొన్నారు పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ఏకాగ్రతతో పరీక్షలకు హాజరై తాము కష్టపడి చదివిన విషయాలను నిబద్ధతతో రాయాలని సూచించారు కష్టానికి ఫలితం తప్పక లభిస్తుందని భయాందోళనలకు లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు అదే విధంగా తమకు విద్య బోధించిన అధ్యాపకులకు కూడా మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కేకే కృష్ణ ఆకాంక్షిస్తూ షాద్‌నగర్ నియోజకవర్గంలోని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# కలాసిగూడలో ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

## మక్తల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

## మహిళలకు 5 వేల రూపాయల విలువైన మ్యామోగ్రఫీ పరీక్షలు ఉచితం




సికింద్రాబాద్ జిల్లా నీటి శుభోదయ ప్రతినిధి సాయి : ప్రింటింగ్ మెషిన్ ఆవిష్కర్త జోహన్నస్ గూటన్బర్గ్ జయంతి(ప్రింటర్స్ డే )ను ప్రింటర్స్ మంగళవారం కలాసిగూడలో ఘనంగా నిర్వహించారు.మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహంకాళి సిఐ రవి కుమార్, ప్రింటర్స్ పాల్గొని జోహన్నస్ గూటన్బర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కలాసిగూడ కమ్యూనిటీ హాల్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఎల్లప్పుడు వినియోగించుకోవాలని వారన్నారు.పిఆర్ఓ శ్రీలత ఆధ్వర్యంలో యశోద, డిడిఎచ్ రెనోవా, డా అగర్వాల్, క్లోవ్ డెంటల్ ల నుండి పలువురు వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు,ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రింటింగ్ మెషిన్ ఆవిష్కర్త జోహన్నస్ గూటన్బర్గ్ జయంతి సందర్భంగా ఆయన స్మృత్యర్థం ఈ క్యాంప్ను నిర్వహిస్తున్నామన్నారు. గత 17 సంవత్సరాలుగా ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తుమన్నారు. ఈ క్యాంపులో కంటి,దంత,ఆర్థోపెడిక్, కార్డియాలజీ, ఈసీజీ, జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్టు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అదనంగా మహిళలకు 5 వేల రూపాయల విలువైన మ్యామోగ్రఫీ పరీక్షలను ఉచితంగా చేశారు. ఉదయం 9 నుంచి 3 గంటల వరకు జరిగిన ఈ క్యాంపులో 2 వందల మందికి పైగా స్థానికులు, చుట్టుపక్కల ప్రాంతాలవాసులు ఈ క్యాంపును వినియోగించుకున్నారు. ఈ క్యాంపులో పాల్గొన్న వారికి నిర్వాహకులు తులసి మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మక్తాల శేఖర్ గౌడ్,సభ్యులు జెవి. సూర్యప్రకాష్, హరి కుమార్, శివ కుమార్, డి. ప్రకాష్, పూర్ణ చందర్, బి. ఆంజనేయులు, నర్సింహ చారి, వేణు గోపాల్, రాజు, శ్రవణ్ కుమార్, సుబ్రమణ్యం, ప్రసన్న కుమార్,బీఆర్ఎస్ నాయకులు వంజరపు ఆంజనేయులు, కాంగ్రెస్ నేత కే. సురేష్, సోషల్ వర్కర్ బాబూరావు, జగత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# హృద్యంగా స్వర మాధుర్యాలు



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: పిల్లన గ్రోవి పిలుపు,విన్నానులే ప్రియా,లే లే లే నా రాజా,సిరిమల్లె సొగసు జాబిల్లి వెలుగు,తెలిసిందిలే తెలిసిందిలే,పరమేశ్వరి జగదీశ్వరి వంటి పాత పాటలు మధ్య కారు ప్రేక్షకుల్ని ఉత్సాహపరచగా థిల్లానా థిల్లానా నా కసికల్ల కూన,బంగారు కోడిపెట్ట వచ్చెనని,జివ్వుమని కొండగాలి,ఓ కలికి రామచిలకా వంటి కొత్తపాటలు కుర్రకారుని హుషారెక్కించిన దృశ్యం సోమవారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రం లో ఆవిష్కృతమైంది.



స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన సినీ సంగీత విభావరి సంగీత ప్రియులను ఆకట్టుకుంది. గాయకులు పురుషోత్తమరావు, పున్నయ్య,మాలతి,ఎస్వీ రమణ,ప్రకాష్, ఇశ్రాయేలు,శేఖర్ బాబు,లక్ష్మీనారాయణ,జనార్ధన్, శ్యాంసుందర్, సాగర్, కీర్తన,శ్రీదేవి, స్నేహ,కళ్యాణి ఆలపించిన గీతాలు హృద్యంగా సాగాయి.

# మర్పల్లి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



నేటి శుభోదయ వికారాబాద్ 24ఫిబ్రవరి : వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని మజీద్‌లో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి మరియు వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంజాన్ ఉపవాస దీక్షల విరమణ సందర్భంలో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో ప్రసాద్ కుమార్ ముందుగా మజీద్‌లో ప్రార్థనల్లో పాల్గొని, అనంతరం ముస్లిం సోదరులతో కలసి ఉపవాసాన్ని విరమించారు. ప్రత్యేకంగా ఖర్జూరాలు అందించి ఉపవాస దీక్ష ముగింపును సూచించడం ద్వారా ఆయన సోదరభావాన్ని, సామాజిక ఐక్యతను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ఆధ్యాత్మిక భావంతో ఇఫ్తార్ విందును నిర్వహించారు. పరస్పర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సామరస్య వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది

# అక్రిడేషన్ కమిటీలో టిడబ్ల్యుజేఎఫ్‌కు ప్రాతినిధ్యం కోరుతూ వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో టిడబ్ల్యుజేఎఫ్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని, జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తిని సభ్యుడిగా నియమించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అక్రిడేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా సాగాలంటే జర్నలిస్టు సంఘాలకు తగిన ప్రాతినిధ్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లు, చిన్న పత్రికల విలేకరుల సమస్యలను సమర్థవంతంగా కమిటీలో ప్రస్తావించేందుకు టిడబ్ల్యుజేఎఫ్‌కు అవకాశం కల్పించాలని లేఖలో వివరించారు. ఈ లేఖ ప్రతిని జిల్లా డిపిఆర్‌వో కి అందజేసినట్లు నాయకులు తెలిపారు. వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో జిల్లా నాయకులు, సంఘ ప్రతినిధులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. జిల్లా పరిపాలన జర్నలిస్టుల హక్కులను గౌరవిస్తూ, సముచిత నిర్ణయం తీసుకుని కమిటీలో టిడబ్ల్యుజేఎఫ్‌కు ప్రాతినిధ్యం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఎ జిల్లా కోశాధికారి కాసోజు శ్రీధర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, గౌరవరపు జగదీష్, మామిడాల వీరబాబు, ఎలిసెట్టి రామకృష్ణ బాబు, వంగ పుంగమ గౌడ్, కరాటే వేణు, పాగా యేనా, భాగ్యరాజ్, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగు మట్ల భూములు స్వాధీనం

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## ఆక్రమణదారుల సామాగ్రి అంబేద్కర్ భవనంలో భద్రపర్చాం

## వెలుగుమట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై మీడియా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెలుగు మట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావుతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 1953 లో కలవల రాజా రామారావు సర్వే నెంబర్ 147, 148,149 లో 31 ఎకరాల 7 గుంటల భూమి భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. భూ దాన్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గమనించిన ఖమ్మం అర్బన్ తహసిల్దార్ 2019 లో ఆక్రమణలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం అర్బన్ తహసిల్దార్ జారీ చేసిన నోటీసులను హైకోర్టులో చాలెంజ్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారని, హైకోర్టు తహసిల్దార్ కు భూదాన్ భూముల అంశంలో జ్యూరిస్డిక్షన్ సరిపోదని తెలుపుతూ తహసిల్దార్ ఆర్డర్ పై స్టే ఇస్తూ పిటిషన్ దారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా భూదాన్ భూమి స్వభావాన్ని మార్చడానికి వీలులేదని తెలుపుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కొర్లపాటి పరమేశ్వరి మరో 9 మంది పిటిషన్ దారులు కలిసి 2023 లో భూదాన్ భూములలో నిర్మించిన నిర్మాణాలను తొలగించకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారని, దీనిపై హైకోర్టు స్పందిస్తూ కోర్టుకు సమర్పించిన పట్టా వివరాలు సరిగ్గా లేవని, భూదాన్ భూములలో పేదలు ఇండ్లు నిర్మించుకున్నట్లు దరఖాస్తు సమర్పించారని, పిటిషన్ దారులకు సంబంధించిన నిర్మాణాలను తొలగించవద్దని, నిర్మాణాలు లేకుండా మిగిలి ఉన్న భూమిలో ఎటువంటి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని స్టేటస్ కో జారీ చేసిందని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞా బోర్డు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందని, జనవరి 17, 2026 నాడు సంబంధిత పిటిషన్ దారులకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని, 5 ఎకరాలు కేజీబీవీ పాఠశాలకు, 5 ఎకరాలు మోడల్ స్కూల్ కోసం మాత్రమే కేటాయింపులు చేసినట్లు తేల్చిందని అన్నారు. భూదాన్ భూములలో నివసిస్తున్న 308 ఆక్రమణదారులకు వెంటనే ఖాళీ చేయాలని జనవరి 17, 2026 న తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు నోటీసులు జారీ చేసిందని అన్నారు. వెలుగుమట్లలో కొంతమంది ఆక్రమణదారులు 2014 లో తమకు అలాట్మెంట్ వచ్చినట్లు కాగితాలు చూపిస్తున్నారని, రికార్డుల పరిశీలనలో ఎటువంటి అలాట్మెంట్ చేయలేదని తేలిందని తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు సర్వే నెంబర్ 147, 148, 149 లో 2023లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు రిట్ పిటిషనర్ ఆవుల శిరీష సంబంధించిన నిర్మాణాలు మినహాయించి మిగిలిన భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పోలీస్ అధికారుల సహాయంతో వెలుగుమట్ల భూదాన్ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం, హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన వారి నిర్మాణాలు మినహాయించి మిగిలిన అక్రమ నిర్మాణాలను తొలగింపు చేశామని అన్నారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో ఎవరికి ఎటువంటి అలాట్మెంట్ ప్రభుత్వం చేయలేదని , ప్రభుత్వం ఏకపక్షంగా పేదల ఇండ్ల నిర్మాణాలు కూల్చి వేస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలలో వాస్తవం లేదని, పలు మార్లు రికార్డులు పరిశీలించి విచారణ చేసిన తర్వాత తెలంగాణ భూదాన్ బోర్డు ఆదేశాల మేరకు నేడు ఆక్రమణల తొలగింపు చేపట్టామని అన్నారు. జనవరి 17, 2026 నాడు తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆక్రమణదారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసిందని, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోమని తెలిపినందున, తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూ దాన్ భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడానికి నేడు చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. అట్టి భూములలో కేజీబీవీ, ఆదర్శ పాఠశాల నిర్మాణానికి సంబంధించి కేటాయించిన 10 ఎకరాలు కాకుండా ఎటువంటి కేటాయింపులు చేయలేదని, ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనం మాత్రమే చేసుకుందని, ఈ భూమి భవిష్యత్తులో ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని అదనపు కలెక్టర్ అన్నారు.

ప్రస్తుతం నిరాశ్రయులైన వారికి కమ్మవారి సంఘంలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. భూదాన్ భూముల ఆక్రమణదారుల సామాగ్రి భద్రంగా అంబేద్కర్ భవనంలో స్టోర్ చేశామని, సంబంధిత ప్రజలు ఎక్కడికి ఆ సామాగ్రి తరలించాలంటే అక్కడికి తరలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావు మాట్లాడుతూ భూ దాన్ భూముల కేటాయింపు సంబంధించి ప్రజల నుంచి కొంతమంది అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులకు ఉన్న పలు సందేహాలకు సమాధానాలు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మూల మలుపు లో ప్రమాదకరం గా మెడికల్ షాప్

## ఆర్ అండ్ బీ రోడ్ నిర్మాణ పనులు కి ఆటంకం


## మెడికల్ షాప్ నడుపుతున్న హోంగార్డ్ ఫ్యామిలీ

## మూల మలుపు రోడ్ పై అక్రమంగా మెడికల్ షాప్

## పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: కొణిజర్ల నుండి చింతకాని వరకు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణంలో నేరడ గ్రామంలో బస్టాండ్ దగ్గర ప్రమాదకరమైన మూలమలుపు ఉంది. మూలమలుపు లో నడిరోడ్డుపై అక్రమంగా మెడికల్ షాపు నిర్మించారు. దానిని తొలగించకుండా రోడ్డు నిర్మించే క్రమంలో మెడికల్ షాప్ అడ్డంకి గా మారింది.కానీ మెడికల్ షాప్ యజమాని మాత్రం రాజకీయ నాయకులు తో పైరవి లు చేస్తూ ప్రభుత్వం రోడ్ పై కట్టిన మెడికల్ షాప్ తొలగించకుండా అవతలి వర్క్ జరగకుండా కొన్ని రోజులు గా ఇబ్బందులు గురిచేస్తున్నాడు. ఈ విషయం పై అధికార్లు స్పందించి రోడ్ నిర్మాణ పనులు వెంటనే జరిగే విధం గా చూసి రోడ్ పై కట్టిన అక్రమ నిర్మాణాలు తొలగించాలి అని డిమాండ్ చేస్తున్నారు .అ మెడికల్ షాప్ ఉన్న చోట మూల మలుపు కూడా ఉండటం తో అది ప్రధాన అడ్డంకి గా మారింది అని గ్రామస్థులు చెబుతున్నారు. వందలాది వాహనాలు తిరిగే ఈ నూతన రోడ్ సక్రమంగా ఉండేలా చేయాలని, నడిరోడ్డుపై అడ్డంగా ఉన్న మెడికల్ షాప్ తక్షణమే తొలగించాలని. రోడ్ సైడ్ ఉన్న నిరుపేదలు డిమాండ్ చేస్తున్నారు.

# వైరా మండల శాఖ పిఆర్టియు ఆధ్వర్యంలో 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులకు ఘన సన్మానం..



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు కు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించిన పిఆర్టియు వైరా మండల శాఖ ఈసందర్భంగాజరిగినకార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టినరసింహారావుమాట్లాడుతూ లయన్ కంటి ఆసుపత్రి ద్వారా ఎంతో మందికి నేత్రదానం ప్రసాదించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నిలిపిన ఉండ్రు శ్యాంబాబు ఎన్నికలలో 20వ వార్డు కౌన్సిలర్గా నిలబడి భారీ మెజారిటీతో గెలుపొందటం నిజంగా వారి సేవా భావానికి తార్కారమని తెలియజేశారు. మనం ఒకరికి సహాయం, సేవ చేస్తే అది ఏదో ఒక రూపంలో భగవంతుడు మళ్ళీ మనకు బహుమతిగా ఇస్తాడు అనటానికి శ్యాంబాబు వరలక్ష్మి వారి విజయం ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు.పిఆర్టియు వైరా మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా వైరా మండలంలోని అనేక పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధి కోసం విశేషమైన కృషి చేశారని కొనియాడారు లయన్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ మిత్రులతో నాకు చాలా సత్సంబంధాలు ఉన్నాయని, ఈ రోజున మా విజయానికి అభినందనలు తెలియజేయడం కోసం ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ బాధ్యులు గన్నవరం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, మహిళా సీనియర్ బాధ్యులు సునీత, సరస్వతి రూప, వైరా మండల అధ్యక్షులువెలిశెట్టినరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ బాధ్యులు ప్రభాకర్, పోలూరి సనత్ కుమార్, రాగి సురేష్, మహబూబ్ అలీ, ఊరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో రూ 67.20 లక్షల విలువ చేసే గంజాయి పట్టివేత

## 101.5 కేజీలు ఎండు గంజాయిని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

## ఒడిస్సా నుంచి హైదరాబాద్ రవాణా




వైరా నేటి శుభోదయ: వైరాలోని ఐఎంఎల్ డిపో ఎదురుగా జాతీయ ప్రధాన రహదారిపై మంగళవారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సుమారు రూ 67.20 లక్షలు విలువ చేసే గంజాయిని పట్టుకున్నారు 101.5 కిలోలు ఎండు గంజాయితోపాటు 2.7 కిలోల హషి ష్ ఆయిల్ ను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ కమిషనర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ సిహెచ్ శ్రీహరి రావు సిబ్బంది మంగళవారం వైరాలోని ఐఎంఎల్ డిపో ఎదురుగా జాతీయ ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా హెచ్ఆర్ 07ఎన్ 61 84 నెంబర్ గల మారుతి కారును అధికారులు పరిశీలించగా ఆ కారులో 101.5 కేజీల ఎండు గంజాయి తో పాటు 2.7 కేజీల ఆశిష్ ఆయిల్ లభ్యమైంది వీటి విలువ సుమారు రూ 67.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్టుకు చెందిన మహమ్మద్ అస్లాం ఒడిస్సా రాష్ట్రం కలిమెలా నుంచి హైదరాబాదుకు ఎండు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఫోర్స్ మెంట్ అధికారుల విచారణలో పట్టుబడిన గంజాయి తో పాటు ఆశిష్ హషిషు ఆయిల్ గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న మారుతి కారును రవాణాదారుడు అతని సెల్ ఫోన్ వైరా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మహమ్మద్ ఇస్లాం తో పాటు అతని సెల్ ఫోను వైరా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అప్పగించారు ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాలు అక్రమ రవాణా సంబంధించిన సమాచారం తెలిసిన వారు 18004252523 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ లు ఎంఎ బాలు కానిస్టేబుల్ సుధీర్ వెంకట్ హరీష్ వీరబాబు హనుమంతరావు విజయ్ ఉపేందర్ పాల్గొన్నారు

# కొమిరిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళకు ఘన సన్మానం

**(నేటి శుభోదయ):** వైరాలో కొమిరిశెట్టి శ్రీధర్ చిట్ఫండ్ కంపెనీ నందు నూతనంగా మొట్టమొదటిసారిగా మహిళా మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాపా చంద్రకళను మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను 2 వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత 13 వ వార్డు కౌన్సిలర్ ముల్లపాటి విజయలక్ష్మిని వారి ఇంటి వద్ద అత్యంత ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ కాప చంద్రకళ మాట్లాడుతూ ఆరో వార్డు ప్రజలు నన్ను గెలిపించి నందు కు ముందు గా కృతజ్ఞతలు తెలియాచేశారు. వైరా మున్సిపాలిటీ అందరి కౌన్సిలర్ల సహకారంతో నెంబర్ వన్ గా ఉంచుతానని పారదర్శకతతో పనిచేస్తామని అవినీతి రహిత పాలన అందించటమే నా ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు వార్డులలో ముఖ్యమైన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్ మెంబర్లు ఆరుగురు మహిళలు కౌన్సిలర్ గా ఎన్నిక కావడం సంతోషమని జిల్లాలోని లయన్ మెంబర్లు నలుగురు మున్సిపల్ చైర్పర్సన్లుగా ఎన్నికయ్యారని ఈ సందర్భంగా తెలిపారు సేవే మార్గంగా పనిచేస్తూ సమాజంలో ఉన్న ప్రజలకు సేవలందించడం ద్వారానే ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడ్డారని ఆయన అన్నారు. వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ముళ్ల పాటి సీతా రాములు మాట్లాడుతూ మున్సిపాలిటీని జిల్లాలోని మోడల్ మున్సిపాలిటీగా మునిసిపల్ చైర్మన్ చంద్రకళ సహకారంతో ముందు ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి లగడపాటి ప్రభాకర్ రావు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు చింతోజు నాగేశ్వరరావు పెనుగొండ ఉపేందర్ రావ్ గద్దె నీరజ చెరుకూరి శ్రీనివాసరావు నంబూరి రామారావు నంబూరి శ్రీనివాసరావు ఏపూరి రాజారావు కొల్లా రాంబాబు కట్ల సురేష్ మిట్టపల్లి శ్రీనివాసరావు శ్రీనివాసరావు సుగ్గల మాధవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

## అమ్మవారి కళ్యాణం కమనీయం

## అమ్మవారికి బోనాలు సమర్పణ



గజ్వేల్ నియోజకవర్గం 24 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మైలారం గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. మంగళవారం నాడు జరిగిన ఈ వేడుకల్లో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండే మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులతో అమ్మవారి పట్నాన్ని వేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మాతమ్మకు కూడా భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. గౌడ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బోర్ర హనుమన్ యుతు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గ అభ్యర్థులకు సన్మానం




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి24. : భీంగల్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల అభ్యర్థులకు మంగళవారం రోజున బోర్ర హనుమన్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు చైర్ పర్సన్ బొదిరె నాగమణిస్వామి, కౌన్సిలరులు లావణ్యనర్సయ్య, నీలం రవిలకు ఘనంగా సన్మానించడం జరిగింది. చైర్ పర్సన్ బొదిరె నాగమణి స్వామి మాట్లాడుతు యుత్ తరఫున నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడే అవకాశం రావడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అభివృద్ధికి యువత చూపిస్తున్న చురుకుదనం అభినందనీయం. సమాజంలో మార్పు తీసుకురావడంలో యువత పాత్ర అత్యంత ముఖ్యమైనది. మీరు చేస్తున్న సేవ, స్వచ్ఛంద, సామజిక చైతన్య కార్యక్రమలు నిజంగా ప్రశంసనీయం. నేను ఎల్లప్పుడు యువతకు అండగా ఉంటను. భీంగల్ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం. మీ ఆలోచనలు, సూచనలు ఎప్పుడు స్వాగతం. ఈ సన్మానం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది. మీ అందరి ప్రేమ, సహకారం ఎల్లప్పుడు ఉండలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బొదిరె లావణ్యనర్సయ్య, నీలం రవి, యూత్ అధ్యక్షుడు గంగం నరేష్, సభ్యులు పురస్తుబద్రి, నరేష్, తిరుపతి, సురేష్, ప్రవీణ్, రెడ్డి, తిరుపతి, శ్రీకాంత్, నవీన్, లింబాద్రి, శ్రీనివాస్, హరీష్, చింటూ, శ్రీనివాస్ ,శివ, తదితర యుతు సభ్యులందరు పాల్గొన్నారు.

# సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్లో...

## రూ.95 వేలకే మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స

## ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని




నేటి శుభోదయ ప్రతినిధి: హైదరాబాద్, ఫిబ్రవరి 24: పేద రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కాచిగూడలోని సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తోందని ట్రస్టీ ఎన్.సుకుమార్, జనరల్ మేనేజ ర్లు ఏ. సోమారెడ్డి, కే.శేషాద్రి, పి. ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. మంగ ళవారం కాచిగూడలోని హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ శశిధరన్, డాక్టర్ జి. ప్రతాప్ రెడ్డి, డాక్టర్ గోవింద్ గాంధీ లతో కలిసి వారు మాట్లాడారు. హాస్పిటల్లో మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకునే పేద రోగులకు నందిని రమేష్ గాంధీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేలు సబ్సిడీగా అందిస్తున్నట్లు వా రు తెలిపారు. ఇతర కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.2లక్షల వరకు అయ్యే ఖర్చును సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్లో మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్సకు రూ.1,45,000 వరకు ఖర్చు




అవుతుందని, అందులో ట్రస్ట్ ద్వారా రూ.50వేలు చెల్లిస్తుండటంతో ప్రత్యేక ప్యాకేజీతో రూ. 95 వేలకే మోకాలికీలు మార్పిడి శస్త్ర చికిత్స పూర్తవుతుందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించదని స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఆరోగ్య బీమా సదుపాయం ఉన్న వారు, సి.జీ.హెచ్.ఎస్ ఉద్యోగులు ఈ సదుపా యాన్ని వినియోగించుకోగలరని తెలిపా రు. అమెరికా టెక్నాల జీతో చేయబడిన ఇంప్లాంట్ ఉపయోగిస్తూ అనుభవజ్ఞు లైన ఆర్థోపె డిక్ వైద్యులచే శస్త్ర చికిత్సలు చే యడం జరుగుతుందన్నారు. చికి త్సా విధానంలో ఏలాంటి మార్పు ఉండదని, అన్ని కార్పొరేట్ ఆసు పత్రుల్లో అందుతున్న మాదిరిగానే ఇక్కడ వైద్య సేవలు అందుతాయ ని వారు పేర్కొన్నారు. శస్త్ర చికిత్స అనంతరం రెండో రోజు నడిపించ డం జరుగుతుందని, మూడో రోజు డిస్ ఛార్జ్ చేస్తామని తెలిపారు. రెండు వారాల తరువాత పనులను యదావిధిగా చేసుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ నెంబర్: 799 5273377 ద్వారా సంప్రదించ వచ్చునని వారు సూచించారు.

# భారత్ విభిన్న సంస్కృతుల నిలయం

## - ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ




ఖమ్మం, నేటి శుభోదయ ::: మై భారత్ -- ఖమ్మం, యువజన వ్యవహారాలు అండ్ క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల యువజన మార్పిడి కార్యక్రమం హోటల్ సూర్య తేజ ప్రైమ్ బ్యాంకెట్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ నుండి 40 మంది యువతీ యువకులు ఖమ్మం జిల్లా సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవడం, చారిత్రక ప్రదేశాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను గురించి అవగాహన చేసుకోవడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను స్థానిక యువతకు తెలియపరచడం, జాతీయ సమైక్యత ను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం 24 ఫిబ్రవరి నుంచి 28 ఫిబ్రవరి వరకు నిర్వహించబడనుంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి మై భారత్ -- ఖమ్మం ఉప సంచాలకులు చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ యువత జాతీయ నిర్మాణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, స్వామి వివేకానందుల ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రతి భారత యువకుడు ఇతర మతాలు, సంస్కృతులను గౌరవిస్తూ, ఎలాంటి ద్వేష భావాలు లేకుండా ఐక్యతతో జీవించాలని సూచించారు. ఇటువంటి అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమాలు యువతలో సోదరభావాన్ని పెంపొందించి, జీవితాంతం ఆనందంగా జీవించే శక్తిని ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, ఎలాంటి ఆశలు లేకుండా సమాజానికి సేవ చేసే గుణం యువతలో పెరగాలని అన్నారు. విద్యాభ్యాస దశలోనే యువతను గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాల సమస్యలు ఏమిటి, వాటిని ఎలా పరిష్కరించాలి అనే అవగాహన యువతకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ అకౌంట్స్ అధికారి కమర్తపు భాను చందర్, యువజన సంఘాల అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్, సయ్యద్ షారుక్ ఇమ్రాన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ అంతర్ జిల్లా యువజన మార్పిడి కార్యక్రమం యువతలో జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు.




# వికారాబాద్ జిల్లాలో మెజారిటీ బిసి ఓట్లే కానీ

# అన్యాయం జరిగింది బీసీ వర్గానికే

**రాజశేఖర్ ఆవుటి న్యాయవాది, మాజీ డీసీసీ ప్రతినిధి వికారాబాద్ జిల్లా.**



నేటి శుభోదయ వికారాబాద్ 24 ఫిబ్రవరి : ముఖ్యముగా బీసీ లను రాజకీయముగా వికారాబాద్ జిల్లాలో చుస్తే... మెజారిటీ బిసిల ఓట్లను కేవలము పల్లకీలు మోసే బోయిలుగా భావిస్తు , తాము గద్దెనెక్కడానికీ మెట్లుగా వాడుకుంటూ దాదాపు 56% శతము ఉన్న బీసీ లకు తీవ్ర అన్యాయము చేయడము అత్యంత దుర్మార్గము ప్రతిపక్షంలో ఉన్నా ,అధికారంలో ఉన్నా ,జనం కోసమే పనిచేసిన నాకు ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ...కనీసం చేస్తున్న న్యాయవాద వృత్తిలో ఉన్న నామినేషన్ పోస్టులు కూడా ఇప్పించకుండా నమ్ముకున్న అధినాయకుడుతాను మాత్రమే గద్దెమీద ఉరేగాలి తన రక్తబంధువులు. మాత్రమే అధికార గద్దెమీద ఉండాలి అనే రీతిలోసంకుచితమనస్తత్వముతో ఆలోచిస్తూతమని కుర్చీ మీద కూర్చోబెట్టిన నాయకులను కనీసము పట్టించుకోకుండా అత్యంత స్వార్ధముతో అధికారము వెలగబెడుతు తనని నమ్ముకున్న వారికి అత్యంత నిర్లక్ష్యముతో అన్యాయము చేస్తు నామినేటెడ్ పోస్టులలో అవకాశకల్పించకుండా గాలికి వదిలేసిన తీరు తీవ్ర గర్హనీయము తమని కుర్చిలో కూర్చోబెట్టిన వారికిభవిష్యత్తులో ఏం చెయ్యాలో బాగా తెలుసు అన్నవిషయముఅధినాయకుడు. మరచి ప్రవర్తించడము ఆతని మూర్ఖత్వానికి నిదర్శనము. నాలుగు పదుల మైలురాళ్ళను ఆడుతూ పాడుతూదాటలేదు నేను.ఊహా తెలిసిన నాటి నుంచి ప్రతి క్షణం పోరాటంతోనే సాగింది.ఎందుకంటే నేను గోల్డెన్ స్పూన్ తో పుట్టలేదు. తాత ముత్తాతల ఆస్తి పాస్తులు వారసత్వంగా పొందలేదు ప్రతిదినం వేదన, అవహేళన అవమానాలను దిగమింగుకుని పేదరికం స్థాయినుంచి మధ్యతరగతి స్థాయికి ఎగబాకాను. ఎవడిని ముంచకుండా ఎవడి మీద ఆధారపడకుండా ధీమాగాఎదిగాను. ఎన్ని మలుపులు చూడలేదు ఎన్ని కుట్రలు అనుభవించలేదు అన్నీ జరిగాయి. మనుషుల్ని చూసాను మనుషుల మనసుల్ని చూసాను మనసుల మతలబులూ చదివాను. అన్నీ తట్టుకుని శిఖరమై నిలిచాను. నన్నెవరూ ఏమీ చేయలేకపోయారు. నా వైభవశిఖరాన్ని నేనే కుప్పకూల్చు కుంటే ...కూల్చుకోవాలి ....!? ఇప్పుడు కూడా అంతే గాని నన్ను తొక్కేవాళ్ళు , నన్ను నాశనం చేసేవాళు ్ళ పుట్టలేదు. ఏం చేసుకోవాలన్నా నన్ను నేనే... ఇంతకన్నా ఏం జరుగుతుంది....యేది.... జరిగితే ఆది జరగనీ.... నేను నాలాంటి , ఎంతమంది నిజమైనా నాయకులము జనం మేలు కోసము ప్రశ్నిస్తూ , పోరాటాలు చేస్తు , ఇన్ని తట్టుకున్నాము ఈ జీవితంలో ద్రోహులు, అసమర్ధులు , మోసగాళ్ళు చేస్తున్న తాటాకు చప్పుళ్లకు బెదురుతామా...అస్సలు ఆదరము , బెదరము అదే మా శైలి.....!! .

# భూదాన్ భూమిలో నిర్మించిన పక్క ఇండ్లు భూస్థాపితం

## నాలుగు జిల్లాల పోలీస్ బలగాల వలయంలో ఇండ్ల కూల్చివేత కన్నింటి పర్యంతంలో నిరుపేదలు సామాన్లు సర్దుకునే సమయం ఇవ్వకుండా ప్రజల ఇండ్లను ఖాళీ చేయించిన అధికార యంత్రాంగం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల లో పక్క ఇండ్లు నిర్మించుకుని గత 12(2014) ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల ఇండ్లను ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పోలీస్,అధికార యంత్రాంగం కలిసి మంగళ వారం పక్క ఇండ్లను భూ స్థాపితం చేశారు. సోమవారం రాత్రి నుంచే వినోభా నగర్ కాలనీ వద్దకు రెవెన్యూ, మున్సిపల్ కార్పోరేషన్,రవాణా శాఖ,అటవీశాఖ, రెవెన్యూ యంత్రాంగం మంది మార్బలం తో రంగ ప్రవేశానికి కాలనీని దిగ్బంధం చేశారు. పక్క ఇండ్లు కూల్చేందుకు జేసీబీలు, క్రేన్లు,సామాన్లు తరలించేందుకు కేఎంసి,ప్రైవేట్ వాహనాలు సిద్ధం చేసుకున్నారు.నాలుగు జిల్లాల అయిన ఖమ్మం,భద్రాద్రి






కొత్తగూడెం,మహబూబాద్, వరంగల్ ల నుంచి సుమారు 600 ల మంది పైగా పోలీస్ బలగాలలు ఎలాంటి వివాదాల కు తావులేకుండా నలుదిక్కుల మోహరించారు. మీడియాకు కవరేజ్ నిమిత్తం అనుమతిని నిరాకరించారు. దింతో తెల్లవారుజామున నుంచే పక్క ఇండ్ల కూల్చి వేతకు ప్రణాళిక చేసుకుని షురూ చేశారు. ఇండ్లు కూల్చివేత సమయంలో ఇంటి యజమాని లేనట్లయితే ఆ ఇంటిని వీడియో రికార్డ్ చేసుకుని,సమాన్లకు ఆర్డీవో,తహసీల్దార్ సమక్షంలో పంచనామా చేసి వస్తు సామాగ్రిని పునరావాస షెల్టర్ కు తరలించి ఇండ్లు కూల్చే పనికి పూనుకున్నారు. దింతో మొన్నటి వరకు కళకళ ఆడిన వినోభా నగర్ కాలనీ ఇప్పుడు స్మశాన వాటికను తలపిస్తోంది.

### ఖమ్మం అర్బన్ మండలం వెలుగు మట్ల రెవెన్యూ పరిధిల

147,148,149 సర్వే నెంబర్ లలో మొత్తం 31.07 ఎకరాల భూదాన్ భూమి ఉంది.దీనిలో ని 149 సర్వే నెంబర్ లో ఆచార్య వినోభా పేరుతో ఉన్న 1954 వ సంవత్సరం నుంచి రెవెన్యూ రికార్డ్ మేరకు కసరా పహానిలో ఉన్న 27.7 గుంటల భూమిలో ఇతరేతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన సుమారు 8 వందల కుటుంబాలు 2014 వ సంవత్సరం లో భూదాన్ ట్రస్ట్ బోర్డ్ ఆదేశాల మేరకు 100 గజాల చొప్పున భూమిని పంచుకుని గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నట్లు నివాస ప్రజలు తెలిపారు.ఈ క్రమంలో గుడిసెలు వేసుకున్న ప్రజలను ట్రస్ట్ బోర్డ్ పట్టాలు ఇవ్వనున్నట్లు అక్కడి నాయకులు కొందరు వారిని ఉద్దేశ్య పూర్వకంగా ఆశ కల్పించి పక్క ఇండ్లు నిర్మించుకున్న వారికే స్థలం దక్కుతోందని నమ్మబలకడంతో,ఆర్ధిక స్థోమత లేకపోయి నప్పటికీ సొంత గ్రామాల్లో ఉన్న వ్యవసాయ భూమిని అమ్ముకుని కొందరూ, ఆడపిల్ల పెండ్లి కొరకు దాచుకున్న సొమ్ముతో మరికొందరు, ఆడవాళ్ల మెడలో ఉన్న బంగారపు పుస్తెలా తాడు ను అమ్మేసి ఇంకొందరూ పక్క ఇండ్లను తీర్చి దిద్ది నిర్మించుకున్నారు. అక్కడి ఇండ్లకు విద్యుత్, తాగునీటి సౌకర్యం లేకపోయిన నాయకుల మాటలు నమ్మి నట్టేట మునిగారు. ఇక్కడ నివసించే ప్రజానీకానికి విద్యుత్,త్రాగు నీరు ఇతరేతర వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరాకరించింది. చేసేదేమీ లేక అక్కడ లీడర్లుగా చెలామణి అయ్యే వారి మాయమాటలు నమ్మి

### మౌలిక సదుపాయాలు

విద్యుత్,త్రాగు నీటి సౌకర్యం పేరుతో లక్షలాది రూపాయలు అక్కడి నాయకులు దండుకున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అంతే కాదు విలువైన భూమి తాము చే జిక్కించుకోవాలంటే న్యాయస్థానం లో ఫైట్ చేయడానికి డబ్బులు అవసరమవుతాయని ఒక్కో ఇంటి యజమాని నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్ని విధాలా అక్కడి నిరుపేద ప్రజల్లో ఆశలు కల్పించిన నాయకులు వారి ఇండ్లలో విషాదాన్ని మిగిల్చారు. పక్క ఇండ్లు నిర్మించుకున్న వారికి భూదాన్ ట్రస్ట్ ఇచ్చే పట్టాలు ఇచ్చి హక్కు కల్పిస్తామని చెప్పి,వారు మాత్రం డబ్బులు వెనుకేసుకోవడం బాధాకరం.ఒకే స్థలాన్ని పలువురు పెరిటా మార్చుతూ,లక్షల్లో దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తీరా అధికార యంత్రాంగం ఇండ్లు కూల్చే సమయానికి, అండగా ఉంటామని చెప్పిన నాయకులు వారి పక్షాన కనిపించక పోవడంతో ఆత్మస్థైర్యం కోల్పోయి నిస్సహాయ స్థితిలో కనిపించారు. ముల్లే,మూట సర్దుకుని వాహనాల్లో నిర్వాసితులు తీసుకెళ్తు కనిపించిన దృశ్యాలు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.

# జాగ్రత్తగా విద్య విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించండి

## నాణ్యమైన డేటా ను రాష్ట్రానికి అందించండి

## జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధనా మండలి రాష్ట్రవ్యాప్తంగా ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసిపై 33 జిల్లాలలో ఒక శాంపుల్ సర్వేను రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్నది. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ఆదేశాల మేరకు 1 నుండి 5వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికిగాను ఏడు మంది రిసోర్స్ పర్సన్ లు హైదరాబాదులో శిక్షణ పొందారు వారు 23, 24 తేదీలలో జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ఎంపిక చేసిన 194 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోర్సు డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని మాట్లాడుతూ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, విద్యార్థులతో వారి స్థాయిలోనే మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తగా టాస్క్ షీట్లను చూపిస్తూ ఎప్పటికప్పుడు వచ్చేటువంటి ట్యాంజేరిన్ అనే యాప్ లో నమోదు చేయాలని తద్వారా జిల్లా మరియు రాష్ట్రానికి నాణ్యమైన డేటా అందుతుంది అని పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి నిహిత్, రిసోర్స్ పర్సన లు శ్రవణ్ కుమార్, నాగిరెడ్డి, శేషు, సుస్మిత, ఏసుబాబు, స్వాతి, మరియు 134 మంది జిల్లా శిక్షణ సంస్థ విద్యార్థులు, 60 మంది నాలుగు (సెంట్ లారెన్స్, అనిబిసెంట్, ట్రినిటీ మరియు బ్రౌన్స్ )కళాశాలకు చెందిన బిఈడి విద్యార్థులు పాల్గొన్నారు.




# ఖమ్మం భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత

# కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం

# ఈ సంఘటను తీవ్రంగా ఖండిస్తున్నాం

## - మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వెలుగుమట్ల పరిధిలో ఉన్న 60 ఎకరాల భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 600 పేద కుటుంబాలపై వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషం, అతిక్రూరంగా ప్రజాస్వామ్యాన్ని అవమాన పరిచే చర్య అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. హైకోర్టు స్టే పేరుతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు స్వయంగా మంత్రి తుమ్మల ఆదేశాలతో రంగంలోకి దిగి పోలీస్ బలగాలను మొహరించి గుడిసెలు కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. భూదాన్ భూములపై ఎప్పటినుంచో కన్నేసిన జిల్లా మంత్రి తుమ్మల సన్నిహితులు రియల్ ఎస్టేట్ వారు ఎప్పటి నుంచో వాటిని ఆక్రమించుకునేందుకు ప్రణాళిక తో పావులు కదుపుతూ ఈరోజు తెల్లవారుజామునే భారీ పోలీస్ బలగాలతో పేదల ఇళ్లను ఖాళీ చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఇళ్లు కూల్చివేసి నిరాశ్రయులను రోడ్డుపైకి నెట్టివేయడం మానవత్వాన్ని మరిచిన చర్యగా వారు అభివర్ణించారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని మాజీ శాసనసభ్యుడిగా,మాజీ జిల్లా మంత్రిగా ప్రజల తరపున అండగా తాను నిలుస్తూ న్యాయపరంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధికారం ఉందని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెప్పక తప్పదని స్పష్టం చేశారు.వెంటనే కూల్చివేతలను నిలిపివేసి, అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

## నీలం పద్మ, వెంకటస్వామి దంపతులకు ఘన సన్మానం

## పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి, కాంగ్రెస్ నేతలు



ఆలేరు, 24 ఫిబ్రవరి 2026 : నేటి శు భోదయ: ఆలేరు నియోజకవర్గం కైలాసపుర కాచారంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక కార్యక్రమాలు:

మంగళవారం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. సిద్దిపేటకు చెందిన వ్యాపారవేత్త చింతరాం దంపతులు ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు.

### నీలం పద్మ-వెంకటస్వామి దంపతులకు సన్మానం:

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. వీరికి పసుపు కుంకుమలు అందించి, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

### పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ బిజిని కళ్యాణి మధు, ఒకటో వార్డు కౌన్సిలర్ పాకాల హరీష్ మౌనిక, ఫెడ్ గ్రామ్స్ అధ్యక్షులు కొత్తూరు నాగరాజు, ముఖ్య అతిథిగా సిద్దిపేట నుంచి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

## పరీక్షల్లో ఉత్తీర్ణులై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి -పుదారి నర్సింహా గౌడ్



గజ్వేల్, 24 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే గజ్వేల్ నియోజక వర్గం విద్యార్థిని, విద్యార్థులకు బిజెపి రాష్ట నాయకులు నర్సింహా గౌడ్(నందన్ గౌడ్) ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని, మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని, పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# పేదల గుడిసెల కూల్చివేత అమానుషం : మాజీ ఎంపీ నామ

## ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా

## కూల్చివేతలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం : మాజీ ఎంపీ నామ

## పేదల వేదనకు ప్రభుత్వం బాధ్యత వహించాలి : మాజీ ఎంపీ నామ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూములల్లో నివసిస్తున్న వందలాది పేదల గుడిసెలను కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఆక్షేపించారు. ఏళ్ల తరబడి అక్కడ నివసిస్తూ జీవనోపాధి సాగిస్తున్న పేద కుటుంబాలకు ముందస్తు గా ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా గుడిసెలను కూల్చివేసి వారిని రోడ్డున పడవేయడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని నామ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు చేసి, చెమటోడ్చి కట్టుకున్న పేదల ఇళ్లను క్షణాల్లో నేలమట్టం చేయడం పేదల గుండెలను పగలగొట్టే చర్య అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ కూల్చివేత సమయంలో మీడియాను కూడా రానివ్వకుండా అడ్డుకోవడం, పారదర్శకత లేకుండా చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. పేదలపై ఇలాంటి కఠిన చర్యలు తీసుకోవడం సరైంది కాదని, ప్రభుత్వానికి బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. భూదాన్ భూములల్లో నివసిస్తున్న వారి వివరాలు సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు లేదా స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ నిలబడతుందని, వారి హక్కుల కోసం పోరాడతామని నామ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో అభివృద్ధి అవసరం ఉన్నప్పటికీ, అది పేదల జీవితాలను ఛిన్నాభిన్నం చేసేలా ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గానికి ఆదర్శ మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం

**సన్మానం పొందిన ప్రముఖులు:**

మున్సిపల్ చైర్మన్
గంగిశెట్టి చందన రవీందర్ –
మున్సిపల్ వైస్ చైర్మన్
పద్మభాయి నర్సింగరావు
1వ వార్డు కౌన్సిలర్
కప్పు మమత పోషయ్య

గజ్వేల్ నియోజకవర్గం 24 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సమస్యల పరిష్కారం: పట్టణ పరిధిలోని సమస్యలను పరిష్కరించి, పేద ప్రజలకు అండగా నిలవాలని అసోసియేషన్ కోరింది. సామాజిక బాధ్యత: వికలాంగులకు, పెన్షన్ రాని అర్హులకు సాయం చేస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. న్యాయబద్ధమైన సహకారం: మున్సిపాలిటీ అభివృద్ధిలో న్యాయపరమైన పనులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.



**పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు:**


ఈ కార్యక్రమంలో ఆదర్శ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు కిష్టాపురం యాదయ్య, గౌరవ అధ్యక్షులు అటుకూరి స్వామి, ప్రధాన కార్యదర్శి పొన్నాల కుమార్, కోశాధికారి మైస సంతోష్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రోగ్రెసివ్ రికగ్నైడ్ పెన్షనర్స్ అసోసియేషన్ పిఆర్ పిఏ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో చర్చ్ కాంపౌండ్ , ప్రగతి నగర్ ప్రాంతంలో నివాసముంటున్న పెన్షనర్స్ కు పి ఆర్ పి ఏ సభ్యత్వాన్ని అందజేశారు . అనంతరం జరిగిన పి ఆర్ పి ఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యలమద్ది వెంకటేశ్వర్లు (వైవీ ) మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు. పిఆర్సి ను వెంటనే ప్రకటించి, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, ఎం సీతారామయ్య, వి. జగన్మోహన్రావు, జి ఎస్ నారాయణ , పి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షం అపార నష్టం

## నేలమట్టమైన మొక్కజొన్న తోటలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లాలో అకాల వర్షంతో రైతన్నకు అపారమైన నష్టం వాటిల్లింది. ఖమ్మం సమీపంలో ఉన్న చింతకాని మండలంలోని రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. ముఖ్యంగా నాగిలిగుండ గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న పంటలు గాలివాన ధాటికి పూర్తిగా నేలమట్ట మయ్యాయి. చేతికి వస్తుందనుకున్న పంట కళ్లముందే నాశనం కావడంతో రైతులు కన్నీరుమున్నీ రవుతున్నారు.

### తీవ్ర నష్టం

పంట కోతకు వచ్చే సమయంలో వచ్చిన ఈ వర్షం వల్ల మొక్కజొన్న కంకులు నేలపాలై కుళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది.

### పెట్టుబడి వృథా

ఎకరానికి వేల రూపాయలు ఖర్చు చేసి, రేయింబవళ్లు కష్టపడి పెంచిన పంట ఇలా నేలమట్టం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.



### ప్రభుత్వానికి విన్నపం

అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం అందించాలని నాగిలిగుండ రైతులు వేడుకుంటున్నారు. ప్రకృతి ప్రకోపానికి బలియైన అన్నదాతను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, నష్టాన్ని అంచనా వేసి రైతులకు భరోసా కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. "కళ్ల ముందే పంట నేల రాలింది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదు. ప్రభుత్వం స్పందించి మమ్మల్ని ఆదుకోకపోతే అప్పుల పాలు కావడం ఖాయం అని తెలిపారు.

# రేషన్ కార్డు దారులకు అందని గృహజ్యోతి పథకం




నేటి శుభోదయ వికారాబాద్ 24 ఫిబ్రవరి : గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గృహజ్యోతి పథకం అమలులోకి వచ్చి సుమారు రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ, అనేక అర్హులైన కుటుంబాలకు ఇప్పటికీ ప్రయోజనం అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రారంభ దశలో దరఖాస్తుల సమయంలో జరిగిన చిన్న తప్పులు, డేటా లోపాలు, ఆధార్-మీటర్ లింకింగ్ సమస్యలు వంటి కారణాల వల్ల చాలా మంది వినియోగదారులు పథకం పరిధిలోకి రాలేకపోయారు. ఈ సమస్యలను సరిచేసేందుకు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎడిట్ ఆప్షన్ ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, ఆ ప్రకటన అమలులోకి రావడంలో ఆలస్యం అవుతుండటంతో ప్రజల్లో నిరాశ నెలకొంది. మున్సిపల్ ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా ప్రభుత్వం సవరణకు ప్రత్యేక అవకాశం ఇవ్వకపోవడం వల్ల అర్హత ఉన్న కుటుంబాలు నిరీక్షణలోనే ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ రేషన్ కార్డు కలిగి ఉన్నప్పటికీ, విద్యుత్ మీటర్ వివరాలు లేదా కుటుంబ వివరాల్లో చిన్న తేడాల కారణంగా గృహజ్యోతి ప్రయోజనం అందని పరిస్థితి ఏర్పడింది. ఇక మున్సిపల్ కార్యాలయాల్లో విచారణకు వెళ్లిన వినియోగదారులకు స్పష్టమైన సమాధానాలు లభించడం లేదు. కొంతమంది సిబ్బంది వినియోగదారుల సందేహాలు కూడా చెప్పలేని పరిస్థితి నెలకొన్నది ఇంకా ప్రజల్లో మరింత గందరగోళం పెరుగుతోంది. దీంతో ఎడిట్ ఆప్షన్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో తెలియక అర్హులైన వినియోగదారులు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసి, తప్పుల సవరణకు అవకాశం కల్పించి, పథకం నిజమైన లబ్ధిదారులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ 30డివిజన్లోని డిబిఆర్ నగర్ వన్ కు చెందిన పాలవాయి యోనా తాను (34) గుండెపోటుతో మంగళవారం హఠాన్ మరణం చెందాడు. గత రెండు రోజులుగా చాతిలో నొప్పితో బాధపడుతున్న సదరు యువకుడు అక్కడి స్థానిక ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. ఈ క్రమంలో ఇంటికి వచ్చిన సదరు యువకుడు అదే నొప్పితో బాధపడుతుండగా... ఖమ్మం నగరంలోని ఓ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించాడు. మృతుడికి భార్య , ఐదు సంవత్సరాల ఒక కుమార్తె, ఆరు నెలల కుమారుడు ఉన్నారు. కాగా రోజు ఎంతో ఉత్సాహంగా కనిపించే యువకుడు ఒక్కసారిగా కానరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు, కాలనీవాసులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు.

# ఉత్సాహంగా మొదలైన 'ఆటవిడుపు'

## మూడు రోజులు రాజకీయాలు పక్కనపెట్టి క్రీడలకే ప్రాధాన్యతనివ్వాలి – స్పీకర్ అయ్యన్నపాత్రుడు



అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ 'ఆటవిడుపు' క్రీడా కార్యక్రమాలు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు , శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్సీలు, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, శాప్ చైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం బెలూన్లు ఎగురవేసి ఈ క్రీడా పండుగను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధుల మధ్య జరిగిన టగ్ ఆఫ్ వార్, రన్నింగ్, తదితర పోటీలు అందరినీ ఎంతగానో



ఆకట్టుకున్నాయి. స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్ టీం లీడర్లగా వాలీబాల్ ఆడారు. ?ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో, రాజకీయాలతో



బిజీగా ఉండే ప్రజాప్రతినిధులకు బయటకు వెళ్లినా, ఇంటికి వెళ్లినా, అసెంబ్లీలో ఉన్నా నిరంతరం టెన్షన్ వాతావరణమే ఉంటుందని, ఈ ఒత్తిడి నుంచి ప్రశాంతత పొందేందుకు ఇలాంటి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ తన సొంత ఆలోచన కాదని, 1983లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యేలు కూడా క్రీడల్లో పాల్గొనాలని లాల్ బహదూర్ స్టేడియంలో తొలిసారిగా క్రీడా పోటీలు నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో తాను, బుచ్చయ్య చౌదరి మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచి ఆ క్రీడల్లో పాల్గొన్నామని తెలిపారు. ఆ తర్వాత కాలక్రమంలో ఆగిపోయిన ఈ క్రీడలను, తాను స్పీకర్ అయిన తర్వాత సభ్యులందరితో చర్చించి మళ్లీ ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రస్తుతం సభలో 78 శాతం మంది యువ ఎమ్మెల్యేలు ఉన్నారని, వారి ఉత్సాహాన్ని చూసి క్రీడలను ప్రోత్సహి స్తున్నామన్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ పాల్గొనేలా వయసుల వారీగా విభజించామని తెలిపారు. ఈ 'ఆటవిడుపు' కార్యక్రమానికి శాప్, పోలీస్ శాఖ, ఇతర అధికారులు పూర్తిగా సహకరిస్తున్నారని అభినందించారు. తాను డిగ్రీ చదివిన తర్వాత నర్సీపట్నం పోలీస్ గ్రౌండ్స్‌లో వాలీబాల్ ఆడుకుంటున్న సమయంలో, 1983లో ఎన్టీఆర్ గారు పిలిచి మరీ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని స్పీకర్ తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అలాగే ఎమ్మెల్యే



గణబాబు కూడా జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారుడని కొనియాడారు. ఈ మూడు రోజుల పాటు జరిగే క్రీడలను వీక్షించేందుకు ప్రజలు కూడా స్టేడియానికి రావచ్చని ఆయన ఆహ్వానించారు. క్రీడల ముగింపు రోజున సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందులో ఎమ్మెల్యేలు అందరూ ఉత్సాహంగా పాల్గొని డ్యాన్సులు, స్కిట్స్ వేయాలని, గతంలో మహిళా సభ్యులు పెద్దగా పాల్గొనలేదని ఈసారి వారు కూడా తప్పక పాల్గొనాలని సూచించారు. గత ఏడాది ఆంజనేయులు తదితరులు వేసిన స్కిట్ అందరినీ ఆకట్టుకుందన్నారు. అలాగే, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు ముగింపు రోజు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ కుటుంబ సభ్యులతో కలిసి రావాలని కోరారు. ప్రజాప్రతినిధులు ఆడుతున్నప్పుడు మీడియా కూడా ఈ మూడు రోజులు రాజకీయాలను పక్కనపెట్టి క్రీడలకే ప్రాధాన్యతనిచ్చి వార్తలు ప్రచురించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను కోరారు.

# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి

## సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్

## 28, 30 , 32 డివిజన్ల సిపిఐ కౌన్సిలర్లకు ఘన సన్మానం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రజలిచ్చిన విశ్వాసాన్ని కౌన్సిలర్లు నిలబెట్టుకోవాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ 32వ డివిజన్లోని సింహాద్రి నగర్ లో 28 30 32 డివిజన్లో సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు దండి శ్రీజ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఇచ్చిన గెలుపును అవార్డుకే కాకుండా ఇతర ప్రాంత కమ్యూనిస్టు ప్రజల సౌకర్యార్థానికి కృషి చేయాలన్నారు. తమ పార్టీ పట్ల ప్రజలు చూపించిన ఆధార అభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా మా కౌన్సిలర్లు ప్రజల తలలో నాలుకల పిలిస్తే పలుకుతారని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ నుంచి నిధులు తీసుకువచ్చే వార్డులను అభివృద్ధి పథంలో చెప్పన్నా నడిపిస్తారన్నారు. మున్ముందు కూడా ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీకి సహకారం ఇవ్వాలన్నారు. అనంతరం సింహాద్రి నగర్ కాలనీవాసులు తమ ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలపై సభ ముఖంగా ఏ కరువు పెట్టారు. వెంచర్ లోకి వచ్చే రోడ్డు మినహాయిస్తే అన్ని మట్టి రోడ్లు, డ్రైనేజీ మంచినీటి పైపులు లేవన్నారు. ఈ సమస్యను పరిష్కారం చేపించాల్సిందిగా కౌన్సిలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగాల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 24.: భీముగల్ పట్టణంలో రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి తెలుపడం జరిగింది. భీంగల్ పట్టణంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఉదయం 8.30 నిమిషాలకు పరీక్ష కేంద్రాలకి చేరుకోవలని సూచించారు. ఉదయం 9.05 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతంచేది. లేదని పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు అని స్పష్టం చేశారు.

# అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

## అన్ని దానాల కన్నా మిన్న అన్నదానం – నంగునూరి సత్యనారాయణ




గజ్వేల్ నియోజకవర్గం 24 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ : అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ప్రతివారం నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని ప్రతి మంగళవారం దాతల సహకారంతో పులిహోర పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వివిధ సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ సేవా భావం దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్, ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్ ఉమేష్, దూబగుంట లక్ష్మణ్, నంగునూరి విజయ్, నంగునూరు సత్యనారాయణ దంపతులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భూదాన్ భూమిలో నిర్మించిన పక్క ఇండ్లను తొలగించిన రెవెన్యూ అధికారులు

## నాలుగు జిల్లాల పోలీస్ బలగాల వలయంలో ఇండ్ల కూల్చివేత ప్రభుత్వానికి మేలు చేసే పని అని హర్షం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల లో పక్క ఇండ్లు నిర్మించుకుని గత 12(2014) ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల ఇండ్లను ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పోలీస్,అధికార యంత్రాంగం కలిసి మంగళ వారం పక్క ఇండ్లను భూ స్థాపితం చేశారు. సోమవారం రాత్రి నుంచే వినోభా నగర్ కాలనీ వద్దకు రెవెన్యూ,మున్సిపల్ కార్పోరేషన్,రవాణా శాఖ,అటవీశాఖ, రెవెన్యూ యంత్రాంగం మంది మార్బలం తో రంగ ప్రవేశానికి కాలనీని దిగ్బంధం చేసేశారు.పక్క ఇండ్లు కూల్చేందుకు జేసీబీలు, క్రేన్లు,సామాన్లు తరలించేందుకు కేఎంసి,ప్రైవేట్ వాహనాలు సిద్ధం చేసుకున్నారు.నాలుగు జిల్లాల అయిన ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాద్, వరంగల్ ల నుంచి సుమారు 600 ల మంది పోలీస్ బలగాలలు ఎలాంటి వివాదాల కు తావులేకుండా నలుదిక్కుల మోహరించారు. దింతో తెల్లవారుజామున నుంచే పక్క ఇండ్ల కూల్చి వేతకు ప్రణాళిక చేసుకుని షురూ చేశారు. ఇండ్లు కూల్చివేత సమయంలో ఇంటి యజమాని లేనట్లయితే ఆ ఇంటిని వీడియో రికార్డ్ చేసుకుని,సమాన్లకు ఆర్డీవో,తహసీల్దార్ సమక్షంలో పంచనామా చేసి వస్తు సామాగ్రిని పునరావాస షెల్టర్ కు తరలించి ఇండ్లు కూల్చే పనికి పూనుకున్నారు. దింతో మొన్నటి వరకు కళకళ ఆడిన వినోభా నగర్ కాలనీ ఇప్పుడు ఖాళీ చేశారు. ప్రభుత్వానికి మంచి చేశారనే విషయం అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగు మట్ల రెవెన్యూ పరిధిల 147,148,149 సర్వే నెంబర్ లలో మొత్తం 31.07 ఎకరాల భూదాన్ భూమి ఉంది.దీనిలో ని 149 సర్వే నెంబర్ లో ఆచార్య వినోభా పేరుతో ఉన్న 1954 వ సంవత్సరం నుంచి రెవెన్యూ రికార్డ్ మేరకు కసరా పహానిలో ఉన్న 27.7 గుంటల భూమిలో ఇతరేతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన సుమారు 8 వందల కుటుంబాలు 2014 వ సంవత్సరం లో భూదాన్ ట్రస్ట్ బోర్డ్ ఆదేశాల మేరకు 100 గజాల చొప్పున భూమిని పంచుకుని గుడిసెలు వేసుకుని నివాసం



ఉంటున్నట్లు నివాస ప్రజలు తెలిపారు.ఈ క్రమంలో గుడిసెలు వేసుకున్న ప్రజలను ట్రస్ట్ బోర్డ్ పట్టాలు ఇవ్వనున్నట్లు అక్కడి నాయకులు కొందరు వారిని ఉద్దేశ్య పూర్వకంగా ఆశ కల్పించి పక్క ఇండ్లు నిర్మించుకున్న వారికే స్థలం దక్కుతోందని నమ్మబలకడంతో,ఆర్థిక స్థోమత లేకపోయి నప్పటికీ సొంత గ్రామాల్లో ఉన్న వ్యవసాయ భూమిని అమ్ముకుని కొందరూ, ఆడపిల్ల పెండ్లి కొరకు దాచుకున్న సొమ్ముతో మరికొందరు, ఆడవాళ్ల మెడలో ఉన్న బంగారపు పుస్తెలా తాడు ను అమ్మేసి ఇంకొందరూ పక్క ఇండ్లను తీర్చి దిద్ది నిర్మించుకున్నారు. ఇక్కడ నివసించే ప్రజానీకానికి విద్యుత్,త్రాగు నీరు ఇతరేతర వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరాకరించింది. చేసేదేమీ లేక అక్కడ లీడర్లుగా చెలామణి అయ్యే వారి మాయమాటలు నమ్మి

### మౌలిక సదుపాయాలు

విద్యుత్,త్రాగు నీటి సౌకర్యం పేరుతో లక్షలాది రూపాయలు అక్కడి నాయకులు దండుకున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అంతే కాదు విలువైన భూమి తాము చే జిక్కించుకోవాలంటే న్యాయస్థానం లో ఫైట్ చేయడానికి డబ్బులు అవసరమవుతాయని ఒక్కో ఇంటి యజమాని నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్ని విధాలా అక్కడి నిరుపేద ప్రజల్లో ఆశలు కల్పించిన నాయకులు వారి ఇండ్లలో విషాదాన్ని మిగిల్చారు. పక్క ఇండ్లు నిర్మించుకున్న వారికి భూదాన్ ట్రస్ట్ ఇచ్చే పట్టాలు ఇచ్చి హక్కు కల్పిస్తామని చెప్పి,వారు మాత్రం డబ్బులు వెనుకేసుకోవడం బాధాకరం.ఒకే స్థలాన్ని పలువురు పేరిటా మార్చుతూ,లక్షల్లో దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తీరా అధికార యంత్రాంగం ఇండ్లు కూల్చే సమయానికి,

### అండగా ఉంటామని చెప్పిన నాయకులు

వారి పక్షాన కనిపించక పోవడంతో ఆత్మస్థైర్యం కోల్పోయి నిస్సహాయ స్థితిలో కనిపించారు. ముళ్లే,మూట సర్దుకుని వాహనాల్లో నిర్వాసితులు తీసుకెళ్తు కనిపించిన దృశ్యాలు ప్రతి ఒక్కరినీ కంట పడింది. ఇది ఇలా ఉండగా ఇన్ని ఎకరాల భూమిని కాపాడిన రెవెన్యూ, పోలీసుల తీరును ప్రశంసిస్తూ ప్రభుత్వం చేత శభాష్ అనిపించుకున్నారు. ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరు కూడా ప్రోత్సహిస్తే మంచిది కాదు అనే భావన కలుగుతుంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620